

# ప్రమాదాల నివారణకు రోడ్డు మరమ్మతులు


8వ పేజీలో...

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 10, ఫిబ్రవరి 2025 16 పేజీలు






## ముగిసిన డీసీసీబీ, పీఏసీఎస్‌ల..

# పదవీకాలం

## ప్రత్యేక అధికారులను నియమించనున్న ప్రభుత్వం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** స్థానిక సంస్థలకు సంబంధించి ఒక్కటొక్కటిగా పదవీకాలం ముగుస్తుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపాలిటీలు పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఎంపీటీసీలు జడ్పిటిసి లకు ముందుగా ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిపేందుకు సన్నాహాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో డిసిసిబి, పిఎసిఎస్ ల పదవీకాలం కూడా ఈ నెల 15 తో ముగియనుంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా నాగార్జున మార్కెటింగ్ సొసైటీ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు పాలకవర్గాల ఐదేళ్ల కాల పరిమితి ఈనెల 15న ముగుస్తుంది. గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం డిసిసిబి, పిఎసిఎస్ లకు కూడా ప్రత్యేక అధికారులను నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతము ప్రాదేశికాల ఎన్నికలు జరపాలని భావిస్తున్న ప్రభుత్వం సింగిల్ విండోలు ఎన్నికలు వెంటనే నిర్వహించటం సాధ్యపడదు. ఈ క్రమంలో ప్రత్యేక అధికారులను నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక వరుస ఎన్నికలు జరగనున్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 పిఎసిఎస్ లు

పదవీకాలం పొడిగింపునకు పైరవీలు

ఇక వరుస ఎన్నికలు నిర్వహించక తప్పదు

సూర్యాపేట జిల్లాలో 44 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు , నల్లగొండ జిల్లాలో 42 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 107 ఉన్నాయి. వీటన్నిటికీ ప్రత్యేక అధికారులను నియమించనున్నారు. మూడు నాలుగు రోజుల్లో ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయవచ్చని

2లో..

## రేషన్ కార్డుల దరఖాస్తులకు..

# బ్రేక్...!

- -వెబ్‌సైట్‌లో ఆప్షన్ తొలగించిన అధికారులు
- -నిరాశతో వెనుతిరుగుతున్న లబ్ధిదారులు
- -పెండింగ్‌లో వేలాది లబ్ధిదారుల దరఖాస్తులు
- -ప్రతి సంక్షేమ పథకానికి కీలకంగా మారిన రేషన్‌కార్డులు
- -స్పష్టత ఇవ్వని క్షేత్రస్థాయి అధికారులు



**భువనగిరి, ప్రభాతవార్త :**

ఎన్నో యేండ్ల తరబడి నుంచి కొత్త రేషన్‌కార్డుల కోసం నిరీక్షణలు చేస్తున్న లబ్ధిదారులకు ఆదిలోనే మరో హంసపాదు ఎదురైంది. ప్రభుత్వం కొత్తరేషన్‌కార్డులు, పేర్లను సరిచేసుకునేందుకు మీ సేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలంటూ రాష్ట్ర స్థాయి సివిల్‌సప్లై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్ళాయి. అర్హులైన ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని మీ సేవా డైరెక్టర్‌కు ఉత్తర్వులు వెళ్ళిన 24 గంటలు గడవకముందే సివిల్‌సప్లై శాఖ తన నిర్ణయాన్ని మార్చుకుంది. ప్రజాపాలనలో తీసుకున్న లిఖితపూర్వక ధరఖాస్తుల పరిశీలనకే పరిమితం కావాలని నిర్ణయించింది. శుక్రవారం రాత్రి మీ సేవా వెబ్‌సైట్‌లో నూతన రేషన్‌కార్డుల ధరఖాస్తులతో పాటు కుటుంబసభ్యుల వివరాలను అదనంగా చేర్చడంతో పాటు ఇతర ఆప్షన్‌ల కరెక్షన్ కోసం సైట్‌లో ఒక ఆప్షన్ ఇచ్చింది. సమాచారం అందుకున్న అనేక మంది లబ్ధిదారులు రేషన్‌కార్డుల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్ళడంతో చేదు వార్త ఎదురైంది. శుక్రవారం రాత్రి ఇచ్చిన

2లో..

## హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీలో చాపకింద నీరులా ..

# అసమ్మతి

**హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 7 మండలాల్లో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, అసమ మ్మతి రోజు రోజుకు పెరుగుతుంది. పార్టీకి అధికారం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ నుంచి అనేక మంది



నియోజకవర్గంలో పాత, కొత్త నేతల మధ్య కోల్డ్‌వార్

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు నువ్వా నేనా అంటున్న నేతలు

ప్రతిచోట పార్టీలో చేరికల వల్ల పెరిగిన గ్రూప్ తగాదాలు

2లో..

# ముగియనున్న డిసిసిబి, పిఎసిఎస్‌ల పదవీకాలం

**(మొదటి పేజీ తరువాయి..)**

భావిస్తున్నారు. పలువురు పాలకవర్గాల కాల పరిమితిని పొడిగించాలని పైరవీలు చేస్తున్నారు. గతంలో కూడా కాల పరిమితిని పొడిగించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతము ఎన్నికలు నిర్వహించే పరిస్థితులు లేకపోవడంతో కాల పరిమితిని పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పలువురు చైర్మన్లు రాష్ట్రస్థాయిలో పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం మాత్రం ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదు. 2020 ఫిబ్రవరి 15న ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత పాలకవర్గాలను ఎన్నుకున్నారు. అదే సంవత్సరం ఫిబ్రవరి 29న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. భారత రాష్ట్ర సమితికి చెందిన గొంగడి మహేందర్ రెడ్డి డిసిసిబి చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జూన్ 28న మహేందర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డి జూలై 1న డిసిసిబి చైర్మన్గా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈనెల 15 తో వీరి పదవి కాలం ముగుస్తుంది. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పిఎసిఎస్ ఎన్నికల్లో కూడా ఆదిపత్యం చూపుతామని ధీమాతో ఉంది. రుణమాఫీ కాంగ్రెస్కు ఎంతో లాభం చేకూరుస్తుందని భావిస్తుంది. ఎక్కువ శాతం మంది రైతులు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందిన నేపథ్యంలో కాంగ్రెస్ పక్షాన రైతులు ఉన్నారని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.

సహకార సంఘాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయ భూములు కలిగిన రైతులకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. వారు మాత్రమే ఎన్నికల్లో ఓట్లు వేయాల్సి ఉంది.

కానీ రైతు భరోసా అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు నిబంధనలు అమలు చేయడంతో రైతుల నుంచి కొంత వ్యతిరేకత వచ్చింది. సదరు వ్యతిరేకతను ఏ మేరకు అనుకూలంగా కాంగ్రెస్ మార్చుకుంటుందో వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వరస ఎన్నికలు సవాల్ గా మారాయి.

# రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆప్షన్‌ను తొలగించారని, తాము ప్రస్తుతం దరఖాస్తులు తీసుకోబోమని, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు తెల్చి చెప్పడంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తితో వెను తిరగాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే ఉన్న రేషన్‌కార్డుల్లో కుటుంబసభ్యుల పేర్ల మార్పులు, చేర్పులతో పాటు కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని, గంపెడాశలతో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరీక్షణలు చేసిన ప్రయోజనం లేకుండా పోవడంతో అనేకమంది లబ్ధిదారులు తీవ్ర నిరాశతోనే వెను తిరిగారు. ఇదిలా ఉండగా ... డిశంబర్ 28, 2023 నుంచి జనవరి 06,2024 వరకు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 2,97,000 అర్జీలు ప్రజల నుంచి అందాయి. నల్గొండ జిల్లాలో 1,13,000, సూర్యాపేట జిల్లాలో 1,06,000, యాదాద్రి భువనగిరి జిల్లాలో 78వేల చొప్పున రేషన్‌కార్డు మంజూరు కోసం దరఖాస్తులు వచ్చాయి. అందులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 69,623 లబ్ధిదారులు రేషన్‌కార్డు లేని కుటుంబాలుగా గుర్తించి నివేదికలు తయారు చేశారు. నల్గొండ జిల్లాలో 25,573, సూర్యాపేట జిల్లాలో 25,376, యాదాద్రి జిల్లాలో 16,674 కుటుంబాలకు రేషన్‌కార్డు లేని కుటుంబాలు ఉన్నట్లు లబ్ధిదారులను గుర్తించారు. దీంతో పాటు గత నెల 21 నుంచి 24 వరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని 1740 గ్రామపంచాయతీలతో పాటు 19 మున్సిపాలిటీల్లో నిర్వహించిన గ్రామసభల్లో నాలుగు పథకాల లబ్ధి కోసం 2,69,265 దరఖాస్తులు రాగా, వాటిలో 1,05,691 దరఖాస్తులు రేషన్‌కార్డుల కోసం అందాయి. ఇందులో నల్గొండ జిల్లాలో 53,844, సూర్యాపేట జిల్లాలో 23,798, యాదాద్రి భువనగిరి జిల్లాలో 28,049 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దశాబ్ద కాలంగా రేషన్‌కార్డు లేని నిరుపేద లబ్ధిదారులు మీ సేవా కేంద్రాల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారే తప్ప నూతన రేషన్‌కార్డుల మంజూరు సమస్య మాత్రం తీరడం లేదు. ఈ నెల 26న నాలుగు పథకాల మంజూరులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 గ్రామపంచాయతీల్లో సంక్షేమ పథకాల మంజూరు ప్రొసీడింగ్‌లను అందజేసేందుకు ఉపక్రమించారు. అయినా నేటికి అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డుల్లో చోటు దక్కకపోవడంతో గ్రామాల్లో కొంత గందరగోళం చోటుచేసుకుంది. ఇప్పటికే మూడు పర్యాయాలుగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా సమస్య మాత్రం తీరడం లేదని రేషన్‌కార్డు లేని పలువురు బాధితులు ప్రభాతవార్త ముందు వాపోతున్నారు. శుక్రవారం రాత్రి రేషన్‌కార్డుల్లో లేని లబ్ధిదారులందరూ మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలంటూ సాక్షాత్తు రాష్ట్ర సివిల్‌సప్లై శాఖ డైరెక్టర్ మీ సేవా కేంద్రాల ఈఎస్‌డీకు సీసీఎస్ రిఫరెన్స్ నెం.ఊటీ-2/2196/2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. 24 గంటలు గడవకముందే మీ సేవా కేంద్రాల్లో దర్శన మిచ్చిన నూతన రేషన్‌కార్డుల దరఖాస్తు వెబ్‌సైట్‌ను తొలగింపుకు గురిచేయడంతో లబ్ధిదారులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్‌కార్డు లేని లబ్ధిదారులందరికి రేషన్‌కార్డులను మంజూరు చేయాలంటూ ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరించినా నేటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో పైలెట్ గ్రామాలుగా గుర్తించి 17 గ్రామపంచాయతీల పరిధిలో అర్హులను గుర్తించిన లబ్ధిదారులను మాత్రమే ప్రొసీడింగ్‌లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్‌కార్డులు పొందడానికి లబ్ధిదారులకు నిర్దిష్టమైన మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసి క్షేత్రస్థాయిలో నెలకొన్న గందరగోళ పరిస్థితులకు ఎలా తెర దించుతారో వేచి చూడాల్సిందే.



# మునుగోడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటున్న

**మునుగోడు, 9ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

మునుగోడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటూ వారి బాగోగులపై ప్రత్యేక దృష్టిపెట్టారు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజలకు ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహిస్తూ, అవసరమైనవారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించడమే కాకుండా, ఆపరేషన్ అయినవారికి రెండోసారి కంటి పరీక్షలు చేయించారు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి. జనవరి 19న మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్యశిభిరం ఏర్పాటు చేసి 1058మందికి కంటి పరీక్షలు చేయించారు. కంటిచూపు మందగించిన 216మందికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించారు. అంతేకాకుండా ఆపరేషన్ అయినవారికి ఆదివారం మరల వైద్యశిభిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉందని పరీక్షలు చేయించారు ఎమ్మెల్యే. కేవలం ఆపరేషన్ చేయించినవారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ, గతంలో జరిపిన వైద్యశిభిరానికి రానివారు కూడా రావడంతో 310మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 124 మందికి ఆపరేషన్‌లు అవసరమని వైద్యులు గుర్తించారు. 58మందిని ఆపరేషన్‌కోసం వెంటనే హైద్రాబాద్ పంపించారు. మిగతావారిని మంగళవారంరోజు పంపించి ఆపరేషన్ పూర్తి చేయిస్తామని తెలిపారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అందరినీ పరిశీలించి, వారికి కంటి చూపు మెరుగయ్యేవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ కడుపున పుట్టిన సొంత బిడ్డలే సరిగా పట్టించుకోని ఈ రోజుల్లో సొంత కొడుకులా మా అందరికీ ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్‌లు చేయించడమే కాకుండా మరోసారి డాక్టర్లతో పరీక్షలతో చేయిస్తున్న మనసున్న మారాజు మా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అని నియోజక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నాయకులుపాలకూరి యాదయ్య, జాల వెంకన్న, జిట్టగోని యాదయ్య, నకరికంటి యాదయ్య, మాదగోని రాజేష్, పాల్వాయి జితేందర్‌రెడ్డి, బొల్లం వెంకన్న, జక్కల శ్రీను, దుబ్బ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీలో చాపకింద నీరులా అసమ్మతి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఇతర నాయకులు భారీ ఎతు ్తన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల్లో సైతం ప్రస్తుత తాజా మాజీ కౌన్సిలర్లు బిఆర్‌ఎస్‌ను వీడి ఒక సంవత్సరంపాటు పదవిలో ఉండి ఇటీవలే మాజీ లుగా మారిన సంగతి విదితమే. అయితే త్వరలో జడ్పీటిసి, ఎంపిటిసి, సర ్పంచ్ ఎన్నికలు రాబోతుండటంతో అధికార, ప్రధాన పార్టీగా కాంగ్రెస్ నుంచి టికెట్‌లు ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దానికి కారణం గతంలో వేరు వేరు పార్టీలో ఉన్న నాయకులంతా నేడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఉండటం. ఈ విషయంలో పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తూ అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతోపాటు నాటి అధికార పార్టీగా ఉన్న బిఆర్‌ఎస్ నేతలతో ఘర్షణలు, పోలీస్ కేసులతో ఇబ్బందులు పడ్డ సీనియర్ నేతలు ఎవరితో అయితే గొడవ పడి కేసులపాలై ఇబ్బంది పడ్డారో అలాంటి నేతలు సొ ంత పార్టీలో చేరి తిరిగి పదవుల కోసం, స్థానిక ఎన్నికల్లో పోటీ కోసం పోటీ పడుతుంటే ఏం చేయాలో అర్థం కాకుండా నేతలు తలలు పట్టుకుంటున్నారు. గ్రామా ల్లో పార్టీ కార్యక్రమాల్లో ఇప్పటికే ఎవరికీవారే యమునాతీరు అన్నట్లుగా అంటిముట్టనట్లుగా అన్నిచోట్ల నాయకులు ఉన్నట్లు స్థానికంగా వార్తలు వినవస్తున్నాయి. పా ర్టీలో చేరికల కోసం జాతీయ, రాష్ట్ర పార్టీతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయాన్ని కాదనలేక గుమ్మగా ఉన్న నేతలు స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్న తరుణంలో ఇతర పార్టీల నుంచి చేరిన నాయకులు తిరిగి తమ పార్టీ నుంచే పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ పావులు కదుపుతుండటాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా అనేకచోట్ల కాంగ్రెస్ పార్ ్టగా పోటీ చేసిన చాలా మంది నేతలు ఓటమిపాలైన పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ వస్తున్నారు. అయితే ఇదే సమయంలో బిఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఏ వ్యక్తి చేతుల్లో అయితే ఓటమి పాలయ్యారో అదే నేతలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్‌గా పోటీ చేయాలని ప్రయత్నించడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ ఈసారి సీటు ఇస్తే గెలిచే అవకాశం ఉన్నా ఇతర పార్ ్ట నేతల చేరికల వల్ల పోటీ చేసేందుకు బి.ఫామ్ వస్తుందా రాదా అనే అనుమానాలు నాయకులలో వ్యక్తమవుతున్నాయి.

మున్సిపాల్ ్టల్లో సైతం అదే తీరు..

హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల్లో సైతం నేతల మధ్య ఇదే మాదిరిగా నువ్వా నేనా అన్న చందంగా కోల్డ్‌వార్ కొనసాగుతుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఆ పార్టీలోచేరి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌లో చేరిన ప్రస్తుత తాజా మాజీ కౌన్సిలర్లు అలాగే బిఆర్‌ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన మరి కొంత మంది ఇతర నేతలు తిరిగి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పెద్ద ఎత్తు న పోటీపడుతుండగా గతంలో వారి చేతుల్లో పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలై ఈసారి ఎలాగైనా గెలవాలని గత కొంతకాలంగా ఆయా వార్డుల్లో పని చేస్తూ క్యాడర్‌ను కాపాడుకున్న నేతలకు పార్టీ ఫిరాయింపులతో కొత్త నేతలతో టికెట్ విషయంలో పోటీ పడి వార్డులలో గ్రూప్ రాజకీయాలు పెరిగిపోయాయి. అనేక చోట్ల పోటా పోటీ కార్య క్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎవరికీవారే పార్టీ తరపున పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ సందర్భంలో అనేకచోట్ల గ్రూప్ రాజకీయాలు పెరిగిపోవడంతోపాటు అనాదిగా కాం గ్రెస్ పార్టీని అంటిపెట్టుకున్న నేతలకు ఈసారి పోటీ చేసే అవకాశం ఎంత మాత్రం దొరుకుతుందనేది ప్రశ్నార్థకమే...స్థానిక ఎని ్నకల్లో ఈ గ్రూప్ రాజకీయాలను కట్టడి చేసి టికెట్ల కేటాయింపు అనేది మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అసమ్మతి బెడద తప్పదనే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది నేతల మధ్య సఖ్యత లేకపోగా కొత్తగా బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో గ్రూప్ రాజకీయాలు బాగా పెరిగి పోయాయి. పార్టీ టికెట్ల విషయంలో దాదాపు అన్నిచోట్ల నేతల మధ్య ఘర్షణ తప ్పనిసరిగా మారనుంది. ఇదే గనుక జరిగితే టికెట్ దక్కని అసమ్మతి నేతలు ఇండిపె ండెంట్‌లుగా పోటీ చేయడం లేదా ఇతర పార్టీల్లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చి సంవత ్సరం గడిచినా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడంతో అనేక మంది నేతలు లోలోన అసంతృప్తితో ఉన్నట్లు ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చర్చించుకో వడం కనిపిస్తుంది. ఏది ఏమైనా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలు అనేవి ఒకవైపు కాంగ్రెస్ పార్టీకి, మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్‌గా మారడం ఖాయం.

# కలకలం రేపిన చోరీ ఘటన - 25 లక్షలు మాయం





## డబ్బుతో ఉడాయించిన గుర్తు తెలియని వ్యక్తి

### పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న పోలీసులు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** న్యాట్‌పల్లి శివారులో ఒక ప్రైవేటు ట్రావెల్ బస్సులో జరిగిన నగదు చోరీ ఘటన నార్కట్‌పల్లిలో కలకలం రేపింది. ఉదయాన్నే అల్పాహారం చేయడానికి హోటల్‌కు వెళ్ళగా హోటల్ వద్ద ఆగిన బస్సులో నుండి నగదు ఉంచిన బ్యాగు దొంగతనానికి గురయ్యింది. ఈ ఘటనతో ఒక్కసారిగా అందరూ ఉలిక్కి పడ్డారు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 11 గంటల సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి 25 లక్షల నగదును తన బ్యాగులో ఉంచుకొని చెన్నై లోని అన్నా నగర్ లో ఒక ప్రైవేట్ బస్సులో ఎక్కి హైదరాబాద్ కు వెళ్తుండగా, మార్గ మధ్యలో నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల పరిధిలోని జాతీయ రహదారి 65 పై రోడ్డు పక్కన గల, పూజిత హోటల్ దగ్గర ఆదివారం ఉదయం 09:30 కి బస్సు ఆపగా, వెంకటేశ్వర్లు అనే వ్యక్తి డబ్బులు ఉన్న బ్యాగును తను కూర్చున్న సీట్లో ఉంచి టాయిలెట్స్ కు కిందికి దిగి, తిరిగి వచ్చి చూసుకునేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు అతని బ్యాగు నుండి 25 లక్షల రూపాయలను దొంగలించుకుని వెళ్ళినారు. బాధితుని ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు పర్యవేక్షించగా ఒక గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పదంగా బస్సు నుండి వెళ్ళడం గమనించామని, కేసును దర్యాప్తు చేసి త్వరలోనే ఛేదిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఇదే హోటల్ వద్ద గతంలో కూడా ఈ తరహా దొంగతనాలు చోటు చేసుకున్నాయి. 2019, 2021 సంవత్సరాలలో కూడా టిఫిన్ చేయడానికి ఆగిన బస్సు నుండి నగదు, బంగారం చోరీ జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అప్పట్లో ఆ కేసును పోలీసులు ఛేదించి అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు కూడా చేశారు. ఇప్పుడు మళ్ళీ అదే రీతిలో దొంగతనం చోటుచేసుకోవడం ఈ ప్రాంత ప్రజలలో కలకలం రేపుతుంది.

## నేరాలు-దారుణాలు

### బీబీనగర్ పెద్ద చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

#### మూడు రోజులు పోలీసులు గాలింపు చర్య
#### ఎట్టకేలకు దొరికిన మృతదేహం



**బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్థాపానికి గురైన వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కు చెందిన షాబాదు చంద్రయ్య (59) డయాలసిస్ పేషంట్ ప్రతిరోజు ఘట్కేసర్ లోని ఆసుపత్రికి వచ్చి వెళ్తాడని దానిలో భాగంగానే గురువారం ఇంటి నుండి బయలుదేరిన చంద్రయ్య సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా బీబీనగర్ పెద్ద చెరువు కట్టపై వ్యక్తి యొక్క చెప్పులు ఇతర సామాగ్రి కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. సమాచారాన్ని అందుకున్న పోలీసులు చెరువు కట్టపై ఉన్న వస్తువులను పరిశీలించి చంద్రయ్య కుటుంబ సభ్యులకు సమాచారాన్ని పంపించగా కుటుంబ సభ్యులు వచ్చి చంద్రయ్య సంబంధించిన వస్తువులుగా గుర్తించారు. చంద్రయ్య చెరువులో పడి ఆత్మ అత్యధిక పాల్పడి ఉండవచ్చని కోణంలో మూడు రోజుల్లో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆదివారం చంద్రయ్య మృతదేహం చెరువులో నుండి బయటకు తీశారు. చంద్రయ్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్థాపానికి చెంది చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## పూర్వ విద్యార్థులు అన్నవితరణ కార్యక్రమం

మునగాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృదాశ్రమంలో ఈవిఆర్ డిగ్రీ 1999 నుంచి 2002 వరకు విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు వివిధ ప్రాంతాలలో ఉద్యోగ వ్యాపార వాణిజ్య వ్యవసాయ రంగాలలో ఉన్నవారు అంతా కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి. సమాజానికి తమ వంతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏదో ఒక రకంగా సహాయ సహకారాలు అందించాలన్న దృక్పథంతో నేడు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు అన్న వితరణ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు .ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సమాజ సేవలముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బొడ్డు శ్రీనివాసరావు పోకల వీరబాబు మల్లు సురేందర్ రెడ్డి సిహెచ్ కిషోర్ కుమ్మరి శేషగిరి పసుపులేటి నాంచారయ్య నరసింహచారి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ యలమంచిలి శ్రీనివాసరావు ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు


## లకుమారపు రత్నామాల జీవితం ఆదర్శం బుర్రి శ్రీరాములు



**మునగాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** మునగాల పరగణ సిపిఎం పార్టీ సానుభూతిపరాలు లకూవరపు రత్నామాల జీవితం నేటి తరానికి ఆదర్శం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో వాసవి భవన్ లో రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు అధ్యక్షతన స్వర్గీయ లకుమారపు రత్నామాల ప్రథమ వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. మునగాల మాజీ సర్పంచ్ లకుమారపు రామయ్య ఆశయాలకు అనుగుణంగా భర్త వరప్రసాద్ సహకారంతో గ్రామంలో అనేకమంది పేదలకు సహాయం చేసినారన్నారు . ప్రజానాట్యమండలి కళాకారులతో రత్నమాల శృతి గీతాలు ఆలపించడంతో పలువురు కంటతడి పెట్టారు. ప్రత్యేకంగా కామ్రేడ్ బుర్రి శ్రీరాములు తన పాటలతో సమాజంలో జరుగుతున్న సంఘటనలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమం లో మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కళాకారులు కుడుముల ఏడుకొండలు, రాంబాబు, సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దవూర ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 1993 10వ తరగతి చదివినవిద్యార్థులు ఆదివారం మల్లికార్జున ఫంక్షన్ హాల్లో సమావేశమై తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు ఆనాటి గురువులు వడ్లపల్లి నర్సిరెడ్డి వంగాల కృష్ణారెడ్డి, సీతా కళ్యాణి, సుజాత సీతారామ శర్మ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనుండి ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షలో మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థికి పదివేల రూపాయలు బహుమానంగా ఇస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో తేరా రజనీకాంత్ రెడ్డి ఇరుమాది పాపిరెడ్డి భీమ్లా నాయక్ నడ్డి అంజనేయులు కిషన్ శ్రీనివాసరెడ్డి ఇరుమాదిశ్రీనివాస్ రెడ్డి ఇరుమాది గోవిందరెడ్డి కిషన్ రెడ్డి ఉపేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి అన్నపాక శ్రీనివాస్ నరేందర్ శివ కవిత పుష్పలత రజిత విజయ భద్రమ్మ రాధమ్మ కవిత తదితరులు ఉన్నారు.

## ఏపీజీ రజనీకాంత్ రెడ్డికి ఘన సన్మానం

పెద్దవూర ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 92 93 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏఏజి రజనీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు రజినీకాంత్ రెడ్డి 1992 93 సంవత్సరంలో హైస్కూల్లో పదవ తరగతి చదివారు పూర్వ విద్యార్థుల సమావేశం సందర్భంగా పెద్దవూర రాగ తోటి విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా తమ మిత్రుడు ఉన్నత స్థానంలో ఉండడం చూసి సంతోషించారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

పెద్దవూర ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో 92 93వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు సుమారు 20వేల విలువగల సౌండ్ సిస్టం ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు తరిరాముకు బహుకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## కొమురయ్య మృతదేహానికి నివాళులర్పించిన సారంగపాణి

**ములుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రం లో శనివారం పరమ పదించిన ముప్పు కొమురయ్య గారి పార్టీవ దేహాన్ని పరామర్శించిన తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కుల రాములునల్లగిరి రవీందర్ రాచర్ల సాయిలు మరియు వెంకటాపూర్ కుల పెద్దలు కుల సంఘం నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయం

***కోదాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:***

ముత్తవరపు లక్ష్మమ్మ, సుబ్బారావుల జ్ఞాపకార్థం ముత్తవరపు పాండురంగారావు మిత్రమండలి ఆధ్వర్యంలో కాపుగల్లు గ్రామ ప్రజలందరికీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో హైదరాబాద్ కు చెందిన శ్యామ్ హాస్పిటల్ వైద్య బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యుల సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రమండలి ఆధ్వర్యంలో పాండు రంగారావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, రాజకీయాల కంటే తనకు ప్రజాసేవ అంటేనే ఇష్టమని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా పాండురంగారావు చూపుతున్న ఔదార్యం మరువ లేనిదని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ముత్తవరపు పాండురంగారావు, లక్ష్మీ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, గుండె, కంటి, ఆర్థోపెడిక్ ,ఈఎన్టి, ఇసిజీతో సహా పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి



రామారావు, కోదాడ మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, ఇఎన్టి ప్రసాద్, డాక్టర్ శ్యామ్, నవీన్, శ్రీనివాసరావు, రావెళ్ల సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మేకల వెంకట్రావు,బొల్లు రాంబాబు, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్తవరపు రామారావు, మల్లంపల్లి వెంకటేశ్వరరావు, బాలబోయిన వీరయ్య, వల్లూరి రవి, లక్ష్మయ్య, మిగడ లింగయ్య, వెంకటేశ్వర్లు, అనబత్తుల సుబ్బారావు, నంబూరు ప్రవీణ్, అప్పారావు, బాడిషా నరసింహారావు, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చు



***కోదాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:***

కోదాడ వ్యవసాయ మార్కెట్ లో రైతులు,వ్యాపారస్తులు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను వైస్ చైర్మన్ బషీర్,డైరెక్టర్లతో కలిసి పరిశించి రైతులతో మాట్లా డారు. మార్కెట్ యార్డ్ లో తాగునీరు తోపాటు పశువులకు, వ్యాపార స్తులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్ లో సమస్య లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అనంతరం చిలుకూరులో గల గోడౌన్ కు దారి లేదని రైతులు తెలపారు. రైతులు వాహనాలలో ఆవులను,గేదెలను తీసుకు వెళ్త ప్పుడు పోలీసు వారు ఆపి ఇబ్బంది పెడుతున్నారని,కొంతమంది బజ రంగ్దళ్ వాళ్ళమని చెప్పి ఇబ్బంది పెడుతున్నారని చైర్ పర్సన్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ డైరెక్టర్లు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, వీరబాబు, సూర్యం, దైవమని, వేణు, కోటయ్య, అమర్ సింగ్,శ్రీను,సెక్రటరీ రాహుల్ మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర సందర్శకృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన గురుకుల బాలికలు

***నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:***

ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు ఆదివారం క్షేత్ర సందర్శన నిర్వహించారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. మల్బరీ ఆకుల తయారీ, వరి సాగు, కూరగాయల, పండ్ల తోటల సాగు, వర్మీ కంపోస్టు ఎరువు తయారీ, చేపల పెంపకం తదితర అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. సీనియర్ ఫ్యాకల్టీ, శాస్త్రవేత్త బి. సౌమ్య విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రంలో సాగు చేస్తున్న పంటలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు శాస్త్రవేత్త సౌమ్య అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల విద్యానాన్ని పరిశీలించారు. కృషివిజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు సాగు



చేస్తున్న పంటలపై అవగాహన పెంపొందించుకున్నారు. క్షేత్ర సందర్శన తమకు ఎంతో విజ్ఞానాన్ని ప్రసాదించిందని విద్యార్థులు అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు రవికృష్ణ, రజిని, శైలజ, రాజ్యలక్ష్మి, భగీరథ, మంజుల, అనూష, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** నడిగూడెం మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. సమా వేశంలో మాల మహనాడు మండల కమిటీని ఎక గ్రీవంగా ఎన్ను కున్నారు.మండల అధ్యక్షుడిగా కొమ్ము మహేష్, ఉపాధ్యక్షుడిగా కామల్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బూరుగడ్డ థామస్, సహాయ కార్యదర్శిగా కళాతిరిపి గురుస్వామి, కోశాధికారిగా కొమ్ము మహేష్, మండల మహిళా అధ్యక్షు రాలుగా నోసిన లావణ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా దాసరి నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలమానాడు నాయకులు గుజ్జా అంజి, పసుపులేటి మల్లికార్జున్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన హరే రామ నామ సంకీర్తన

**మునగాల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రామలింగేశ్వర దేవాలయంలో హరే రామ నామ సంకీర్తన కార్యక్రమానికి గ్రామ పెద్దలు దేవరం. రామిరెడ్డి జెండావిష్కరించి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 వార్షి కోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగే విధంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా నిర్వహణ పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజులపాటు 72 గంటలు నిరంతరాయంగా హరే రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమాన్ భక్త సమాజం , మహిళా భక్త సమాజం భక్తి కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తూముల వీరస్వామి గంధం అంజయ్య కోశాధికారి శర్మ గ్రామ పెద్దలు నల్లపాటి.శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, బోనాల వెంకటప్పయ్య, నల్లపాటి నాగరాజు, చలసాని మాధవరావు, పివిడి. ప్రసాద్, ఈదరావ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ




## పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి

***నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:***



నడిగూడెం మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు నేలమర్రి వెంకటమ్మ భర్త నేలమర్రి ప్రసాద్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం ప్రసాద్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రసాద్ గ్రామంలో పార్టీ పటిష్టతకు, గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గోసుల రాజేష్ మొక్కా బిక్షపతి,దేవభత్తిని రమేష్ ప్రసాద్, దున్నా శ్రీనివాస్, గుజ్జా అంజి,గడ్డం మల్లేష్ యాదవ్,వల్లెపు శ్రీనివాస్, భారీ వెంకన్న, లంజపల్లి సైదులు,కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యకు 15 నిధులు కేటాయించాలి

***కోదాడ టౌన్ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త***

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల ప్రవేశపెట్టే 20252026 రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 నిధులు కేటాయించాలని టి పి టీ ఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు బడుగుల సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పాలకులు విద్యారంగం అభివృద్ధికి తగిన ప్రాధ్యాన్యత ఇవ్వక పోవటంతో ప్రభుత్వం బడులు ఆశించిన స్థాయిలో పేద విద్యార్థులకు తగిన న్యాయం జరగటం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రాష్ట్రబడ్జెట్ లో 6.6 మాత్రమే విద్యారంగానికి కేటా యించారన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యకు గత బడ్జెట్లో 7.6 మాత్రమే కేటాయించారన్నారు. ఎన్నికల సమయంలో మానిఫోస్టలో విద్యకు 15 నిధులు కేటాస్తామని హామీ ఇవ్వటంతో, భారత్ జోడో యాత్రలో విద్యకు 15 కేటాస్తామని హామీ ఇచ్చారాన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో కేటాయించిన బడ్జెట్లో సగటు 14.7లో తెలంగాణ ప్రభుత్వం తక్కువ అన్నారు. ప్రభుత్వం బడుల పూర్వవైభావానికి బడ్జెట్లో తగిన నిధిలు కేటాయించ్చలని కోరారు. పాఠశాలలో మోవలిక సదుపాయాలు కల్పించిచాలని, మంచినీటి సదుపాయాలు కల్పిచాలని, క్రీడాప్రాంగణం, క్రీడా సామాగ్రి అందించాలని, లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్యాని కోరారు.ప్రవేట్ విద్య దోపిడీని నియంత్రిచటం, విద్యా కమిషన్, విద్యాహక్కు చట్టం సూచనలమేరకు ప్రవేటు విద్యాలయాలలో అర్హులైన విద్యార్థులకు 25 సీట్లు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని రత్నవరం, వల్లాపురం గ్రామాలలో రేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి కె.సైదయ్య ఆదివారం తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి రత్నవరం ఫీడర్, సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి,వల్లాపురం ఫీడర్స్ 11కెవి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


*బీబీనగర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*

మండలంలోని వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19992000 బ్యాచ్ కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వారి గత స్మృతులు తోటి వారితో పంచుకున్నారు. వెంకిర్యాల గ్రామంతో పాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. రాబోయే రోజుల్లో మిత్ర బృందం మళ్లీ సమావేశమైనప్పుడు తీసుకోవలసిన నిర్ణయాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలను పదిలపరుచుకునేందుకు ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా



ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండూరు మల్లేష్ గౌడ్, ఖాజా మొయినుద్దీన్, విద్యార్థులు జంగా సతీష్, బూరుగుపల్లి టిల్లు, చిలగాజు గణేష్ కుంభం రమేష్, కొర్ని పాండు, విష్ణు, బలరాం, బాలకృష్ణ, వెంకటేష్ ప్రభాకర్, సుధాకర్, భాను, మెరుగు లక్ష్మి, గోదల్ల స్వప్న, చుక్కల అంసమ్మ, పి. ధనలక్ష్మి, సరిత, రాజమణి, బాలమని పాల్గొన్నారు

## భువనగిరి వార్త



## అంగరంగ వైభవంగా గడి మైసమ్మ తల్లి పండుగ

*తుర్కపల్లి, ఫిబ్రవరి 09(ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గడి మైసమ్మ తల్లి దేవాలయంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా గడి మైసమ్మ తల్లి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడీల వంశస్తుల ఆధ్వర్యంలో గడి మైసమ్మ తల్లికి బోనాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కోల ఆంజనేయులు,సుగుణమ్మ, శ్రీరాములు ప్రమీల, శ్రీరాములు, పాండు ,యాదగిరి, రామచంద్రం ,లింగం, శ్రీనివాస్, నర్సింలు, జనార్దన్, రవి ,రాజు, అమరేందర్, రంగయ్య ,బిక్షపతి, చంద్రశేఖర్, సింగం వెంకటేశం, పెండెం రవి , పాల శ్రీనివాస్, మాదాసు జహంగీర్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*



మండలంలోని కూరెల్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడోత్సవాల సందర్భంగా క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ వీక్షించిన అనంతరం గ్రామస్తులకు,క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరెల్ల క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ క్రీడలు ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంతో పాటు సామాజిక రంగాల్లో వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడతాయని,గ్రామ స్థాయిలో ఉండే క్రీడాకారుల ఉత్తమ ప్రతిభను గుర్తించేందుకు జిల్లా టోర్నమెంట్ క్రీడోత్సవాలు ఎంత ఉపయోగపడతాయని,చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు,గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయానికి దాతల సహకారం

*బీబీనగర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*



మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని లింగ బసవేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం ఆలేరు మండలం సారాజీ పేట నామానికి చెందిన గిరి లత అంజనేయులు 52,116 పడమటి సోమారం గ్రామానికి చెందిన సంగం గీత ఉమేష్ 11,116 రూపాయలు ఆదివారం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య కు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వ రామకృష్ణారెడ్డి, ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేష్, వంటల శ్రీ శైలం, కొమ్మగొని బాస్కర్, మాజి చైర్మన్ యర్రబోతు శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు కుంభం సుభాష్ గౌడ్, నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఆల్వ బలవంత్ రెడ్డి, బద్దం అంజయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సందిగారి చందు, గందు రాజు, బొమ్మగొని విజయ్ గౌడ్, పూజారులు జర్పుల రాంసింగ్, జర్పుల పుణ్యసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*బీబీనగర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*



బీబీనగర్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పటోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్, నాయకులు బింగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*



ఢిల్లీలో బిజెపి భారీ మెజార్టీతో గెలుపొందడంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మండల వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీని నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు,మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ ఢిల్లీ స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని గల్లీ నుంచి ఢిల్లీ దాకా బిజెపి విజయ ఢంక మోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బలింద్రారెడ్డి, బీజేవై మండల పార్టీ అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్, భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, రేగటి మచ్చగిరి, బబ్బూరి శివలింగం, కొత్త భాస్కర్ రెడ్డి, పొడుగు వెంకటేశం, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ గజ్జెల్లి మధు, నాయకులు గద్దం స్వామి, సూర్య, రాజు తదితరులు పాల్గొన్నారు

## అబ్బాస్ బి పార్థివ దేహానికి సిపిఐ ఘన నివాళులు

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):*



మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకు రాలు ,స్వాతంత్ర సమర యోధులు అబ్బాస్ బి(106) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆమె పార్థివ దేహానికి సిపిఐ పార్టీ నాయకులు ఘనంగా నివా సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లాల్ మహ్మద్ భర్తతో పాటు తెలంగాణ సాయుధ పోరాటం లో అబ్బా స్ బీ పార్టీ కోసం పని చేశారనీ, ఆ సమయంలో సహకారంగా ఉంటూ రజాకార్ల చెర నుండి కమ్యూనిస్టులను కాపాడుతూ రజాకార్లు ఇంటికి వచ్చి లాల్ మహ్మద్ గారిని కాల్చి వేయడానికి వచ్చినపుడు చాలా సార్లు దాచి కమ్యూనిస్టులకు ఎంతో ధైర్యవంతంగ ధైర్య సాహసాలు చూపారనీ, నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారన్నారు. నేటికీ వారి కుమారులు మనవడు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఉన్నారని, వారి మనవడు కామ్రేడ్ మహ్మద్ నయూమ్ గ్రామ శాఖ కీలక బాధ్యతలతో పాటు యువజన సంఘంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పని చేశారని తెలిపారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

*మోత్కూర్ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో 2009 10వ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా పాల్గొని గత జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో కొరుటూరి జ్యోతి, మాధవి, మోనిక ఇంద్రజ సునీత లక్ష్మణ్ సురేష్ కార్తీక్ మహేష్ సతీష్ రాజు మహేందర్ తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

*మద్దిరాల /ఫిబ్రవరి 9 :(ప్రభాత వార్త):*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199293 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనా రెడ్డి, పుల్లయ్య, సోమయ్య, రత్నయ్య, కృష్ణారెడ్డి, భద్రరెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీను, వెంకన్న, అంజయ్య, అంబాదాస్, శ్రీదేవి, ఉమారాణి, పద్మ ,తదితరులు, పాల్గొన్నారు.



## ముగిసిన వట్టిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

..ఎరుగండ్లపల్లి ప్రథమ బహుమతి రూ.15,116.
..వట్టిపల్లి ద్వితీయ బహుమతి రూ.10,116



**మర్రిగూడ,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గత వారం రోజులుగా మండలంలోని వట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిసాయి.పలు గ్రామాలనుండి ఈ పోటీలలో పాల్గొనగా, చివరగా ఎరుగండ్లపల్లి ,వట్టిపల్లి గ్రామాల టీములు ఫైనల్‌కు చేరుకొని, మొదటి బహుమతి ఎరుగండ్లపల్లి రూ.15,116లను,అలాగే వట్టిపల్లి టీం రెండవ బహుమతి రూ.10,116లను గెలుచుకోగా,టీంలకు అందజేశారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలకు దాతలుగా ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్ రూ.21,116,కొడాలి అల్వాల్ రెడ్డి రూ.20,116,సల్వోజు భిక్షమాచారి రూ.10,116,విక్రమ్ 5 వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మాజి సర్పంచ్ మారగోని వెంకటయ్య,ఆర్గనైజర్స్ కోన్‌రెడ్డి గిరి,కొంపల్లి నాగరాజు,గాదగోని శ్రీకాంత్,మామిడి గణేష్,బూరెల రవి,గంట రాజు,మామిడి విజయ్,బూరెల రఘు,సల్మాన్,అనిల్,వంశి పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాంపల్లి,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2011-12 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువా,షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్,పచ్చిపాల నర్సింహ్మా,రవి, గాదపాక సైదులు, ఒంటెద్దు వెంకట్‌రెడ్డి,కర్నె యాదయ్య,తిరుమణి మోహన్, ఏకుల రమేష్, విద్యార్థులు వెంకట్‌రెడ్డి, రవి,శ్రీను, లక్ష్మిప్రసన్న, వసంత, అఫ్రీన్,వైష్ణవి,కృష్ణ,లక్ష్మణ్,ధనమ్మ,తదితరులు ఉన్నారు.

## రూ.30వేల విలువైన వెండి కుందుల బహుకరణ



**కట్టంగూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని కొలువైన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవ స్థానానికి మండల కేంద్రానికి చెందిన ఏకుల సైదులు కుటుంబీ కులు రూ.30వేల విలువైన వెండి కుందులు, హారతిగంట లను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామడుగు శ్రీనివాస శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఏకల సైదులు కుటుంబాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్ కుమార్ శర్మలు ఆశీర్వచనం అందజేసి అభినందించారు.

## ఆలయం రంగులకు దాత వితరణ

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ వల్దె సుజాత సారంగం దంపతుల కుమారుడు వల్దె రాకేష్ గుడికి రంగులు వేయించేందుకు 10వేల రూపాయలు ఆలయ పూజారి శివకృష్ణమాచార్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అనిల్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

- 11మంది విద్యార్థుల గైర్హాజర్
- 452మంది విద్యార్థుల హాజరు

*జనగామ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఏడవరోజు ఆదివారం స్పెల్ 2 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈసందర్భంగా జరిగిన పరీక్షలో మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 452మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ విభాగంలో 201విద్యార్థులకు గాను 4గురు విద్యార్థులు గైర్హాజరు కాగా, పరీక్షలకు 197మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 262మంది విద్యార్థులకు గాను 7గురు విద్యార్థులు గైరాజరు కాగా, 255మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండు సెషన్‌లలో కలిపి 463మంది విద్యార్థులకు గాను 11మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 452మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ స్టేషన్‌ఘన్‌పూర్ కరుణాపురం, జఫర్‌గడ్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ నర్మెట, జనగామలోని పలు ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## స్థానికసంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపుఖాయం

*జనగామ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని తెలుపుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయమని జనగామ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ మండలం సిద్దంకి ఎల్లంల గ్రామలలో క్లస్టర్ ఇంచార్జిలు కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ పోకల జమున మాట్లాడుతూ ప్రతీకార్యకర్త మనపార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతీకార్యకర్త కృషి చేయాలని, బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ బాల్దె కమలమ్మ, పానుగంటి ప్రవీణ్ రావుల ప్రశాంత్, మహమ్మద్ యాకుబ్ పాషా, చిగురు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గబ్బిలాలమడుగు మినీ జాతరకు ఏర్పాట్లు

*గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



మండలంలోని ఏపూరు శివారులోని గబ్బిలాలమడుగు శ్రీసమ్మక్క, సారాలమ్మ మినీజాతరకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఏపూరు శివారులోని పాకాల వాగు ఒడ్డున గత కొన్నేళ్లుగా గబ్బిలాలమడుగు జాతర కొనసాగుతున్నది. పెద్ద మేడారం జాతరకు అనుగుణంగా ఇక్కడ కూడా రెండేళ్లకొకసారి ప్రధాన జాతర, ప్రతి యేటా మినీ జాతర నిర్వహిస్తుంటారు. కాగా ఈసారి కూడా ఈనెల 12 నుండి 14 వరకు మినీ జాతర నిర్వహణకు జాతర కమిటి, పూజారుల కమిటి ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు. వనదేవతల గద్దెలకు రంగులు వేసి అందంగా అలంకరించారు. జాతరలో భాగంగా 12న పసుపు కుంకుమల మార్పిడి, 13న గుడిమెలుగుడు వేడుక, 14న వనదేవతల సర్వదర్శనం, మొక్కుల చెల్లింపు, బోనాల సమర్పణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు జాతరకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.




## ఉగాది కవి సమ్మేళనం... పురస్కారాల ప్రధానం

.....సాహితీ మేఖల

**చండూరు,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం,పురస్కారాల ప్రధానం నల్లగొండలో ఘనంగా నిర్వహించ నున్నట్లు చండూరు సాహితీమేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య,నిర్వాహకుడు మద్దోజు సుధీర్‌బాబు ఆదివారం చండూరులో ప్రకటించారు.గత మూడు దశాబ్దాలుగా నిరంతరాయంగా నల్లగొండలో,హైద్రాబాద్‌లో ఉగాది కవి సమ్మేళనం ,వివిద సాహితి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సరం దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు చండూలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.దాశరథి అగ్నిధాన ప్రచురించిన చండూరు సాహితీ మేఖల తెలుగు ఉభయ రాష్ట్రాల స్థాయిలో కవితలు,పద్యగేయ రచన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.ఆసక్తిగలవారు 9396610639 నెంబర్‌కు మార్చి 31లోగా వాట్సప్ ద్వారా తమ రచనలను పంపాలన్నారు. విజేతలకు చండూరులో జరిగే సాహితీ మేఖల వ్యవస్థాపకులు అంబటిపూడి వెంకటరత్నం శాస్త్రిజయంతిసందర్భంగా పురస్కారాలను అందజేస్తామన్నారు.

## కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



మండలంలోని లింగగిరి గ్రామంలో చేపట్టిన కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. స్థానిక లింగగిరి, అమీనాబాద్ గీతపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వరస్వామి-పురమాంబ దేవి ద్వితీయ కళ్యాణ వేడుకలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గౌడ కులస్తులు ఇంటింట జలబెందెలతో ఆలయం వద్దకు తరళివచ్చారు. గుడివద్ద గణపతి పూజ, హోమం, కళశ ప్రతిష్ట చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంఠమహేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిభావాన్ని పెంచుకోవాలన్నారు. ఆలయాల అభివృద్ధికి, గీతకార్మికుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ వేడుకలకు గౌడ కులస్తుల కుటుంబాలు, బంధువులు తరళిరావడంతో లింగగిరి క్రాస్‌రోడ్డు ప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల కుల పెద్దలు, పులి రమేష్, అంబాల శ్రీనుతో పాటు బూడిది వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల చిన్న వెంకన్న, సోమయ్య, చిన్న బాలరాజు, సప్పిడి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, పాల్గొన్నారు.

## పోయిన ఎడ్లను యజమానికి అప్పగింత

*నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

పోయిన ఎడ్లను తిరిగి ఆ యజమానికి అప్పచెప్పిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. నల్లబెల్లి గ్రామ శివారులో పిండి రవికి చెందిన 120000 విలువ చేసే ఒక జత ఎద్దులను తన ఇంటి వద్ద కట్టేయగా ఎవరో గుర్తు గెలియని దొంగలు ఎత్తుకెళ్లారని 100కు కాల్ చేయగా వెంటనే నైట్ బ్లూకోర్ట్ డ్యూటిలో ఉన్న వినయ్ హెచ్‌జీ అశోక్, పీసీ వేణు, పీసీ రాకేష్‌లు ఎస్ఐ గోవర్ధన్ ఆదేశాల ప్రకారం రెండు టీములుగా ఏర్పడి చుట్టు పక్కల గ్రామాలలో వెతకగా కొండాయిల్‌పల్లి గ్రామంలో రెండు ఎండ్లు కనపడగా అవి ఇంటి నుండి తాళ్లు తెంపుకొని వెళ్లినవిగా గుర్తించి యజమాని రవికి అప్పగించారు, రైతులు తమ పశువులను జాగ్రత్తగా కట్టివేసుకోవాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచకొండ కిష్టయ్య





**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏకమై అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఇందుకోసం ఇప్పటినుంచే శ్రమించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచకొండ కిష్టయ్య పిలుపునిచ్చారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహా గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సు వరప్రసాద్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, మాజీ ఎంపీటీసీ కొయగూర నర్సింహా, రైతుబంధుసమితి మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు రత్నం నర్సింహా, కుంభం కిష్టయ్య, రాచకొండ అయిలయ్య, చెరుకుపల్లి సాయిలు, బొడిగె రవీందర్, గోపగోని నర్సింహా, ఆకుల శ్రీనివాస్, మొహమ్మద్ వాజీద్, బొడిగె సాయికుమార్ గౌడ్, జవాజి లింగస్వామి, నమ్ముల అనిల్ గౌడ్, వలిగొండ నరేష్, గోపగోని సత్తయ్య, రెడపాక సురేష్, బండ శ్రీనివాస్, అనంతుల నర్సింహా, రత్నం నాగరాజు, రాచకొండ గాలయ్య, నమ్ముల క్రాంతి, కంకల వీరస్వామి, రాచకొండ వెంకటేశం, రత్నం యాదయ్య, బొడిగె ధనుంజయ, పంతంగి ప్రణయ్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి9*



నకిరేకల్ మండలం లోని మోదినిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చక్రయ్య కుమార్తె  కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఆశీర్వదించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మరో మాజీ ఎంపిటిసి వీరార్జున్ రెడ్డి దొడ్డయ్య గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

*కట్టంగూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*




మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామి కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన నకరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస శర్మ వారికి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, పెద్ది బాల నరసింహగౌడ్, చెవుగోని జనార్ధన్ గౌడ్, బీరెల్లి ప్రసాద్, పనస సైదులు, బెల్లి సుధాకర్, నల్లమద సైదులు, మంగదుడ్ల వెంకన్న, రాచకొండ యాదయ్య, కళ్లెం నాగేశ్వరరావు, పోగుల సాయికుమార్   పాల్గొన్నారు.

## మరో మారు మానవత్వం చాటుకున్న పెద్ది బాలుగౌడ్

*కట్టంగూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

నిత్యం ఏదో ఒక విధంగా సేవా కార్యక్రమాల ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ మాదగోని శ్రీనివాస్ గౌడ్ ను ఆయన ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని అతనికి ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చి మరో మారు తన సేవా నీరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు చేగోని జనార్ధన్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పొడిచేటి సైదులు గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ రాచకొండ యాదయ్యగౌడ్, బీసీ సంఘం జిల్లా నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్,  బిఆర్ఎస్ ,యువజన నాయకులు గోగు సైదులు, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసి అందజేత

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



గత వారం రోజుల క్రితం ఎల్లారెడ్డిగూడెంలో ప్రమాదవశాస్తూ దండు సునీత యాక్సిడెంట్ కి గురయ్యింది,మెరుగైన చికిత్స నిమిత్తం తనను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. కాగా ఆమె చికిత్స నిమిత్తం ఆర్థిక భారం మోయలేని నిరుపేద కుటుంబానికి అండగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశంల సహకారంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్దే భూపాల్ రెడ్డి, ఎల్లెందుల కిట్టు, రూ.2,50,000/- రూపాయలు ఎల్ఓసి,ఉచితంగా మందులు, బాధితురాలు కుటుంబానికి అందజేశారు.పేదల పెన్నిధిగా వారి అవ సరాలను తీరుస్తున్న మంత్రివర్యులు, శాసనసభ్యులకు, ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజల తరఫున అలాగే ఆ కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## అశోక్ రెడ్డి మృతిపట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*




మండలంలోని యెడవల్లి గ్రామానికి చెందిన అల్లుగుబెల్లి ఆశోక్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం.ఆయన అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కలిగించారు.పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఆయన వెంల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*





మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులలో కొలువైఉన్న మహాలక్ష్మీ శ్రీమన్నారాయణ దేవాలయం ప్రథమ వార్షికోత్సవలు ఆదివారం ఘనంగా నిర్వహించ బడ్డాయి. కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఆలయ వ్యవస్థా పకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆనందోత్సాహాలలో డోలలాడించాయి.అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ సాగర్ రెడ్డి, నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ దాసరి రాజు,కంబాలపల్లి మల్లేష్ గారు,పార్టీ నాయకులు సత్తిరెడ్డి ,వంగాల శీను,కృష్ణారెడ్డి,వర్రె శీను,ఆవుల సైదులు, వర్రె మల్లయ్య, దాసరి పుల్లయ్య, భగవంతు రెడ్డి, మల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు భక్తులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన రేగట్టె

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండలంలోని మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన అలుగుబెల్లి అశోక్ రెడ్డి అనారోగ్య కారణాల వలన మరణించగా ఆయన పార్థివ దేహాన్ని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి,మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు,  నివాళుర్పించిన వారిలో నాయకులు బొక్క భూపాల్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, జానీ తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలకై రోడ్డు మరమ్మతులు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త ఫిబ్రవరి 9** నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ళిళిళి కార్యక్రమం ప్రారంభించి జాతీయ,రాష్ట్రీయ రహ దారుల మరియు ళి తీ పంచాయతి రాజ్ రోడ్డు గ్రామాల మధ్య నుంచి వెళ్లే 109 గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల ప్రజలు మరియు వాహనదారులు రోడ్డు దాటుతున్న క్రమంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు ళిళిళి నూతన కార్యక్రమం ద్వారా సంబంధిత పోలీస్ అధికారులు,రోడ్డు సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ కళా బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 41 బ్లాక్ స్పాట్ గుర్తించి ప్రమాదాల నివారణా చర్యలలో భాగంగా గతంలో నల్లగొండ నుంచి చౌటుప్పల్ వెళ్లే లీదీళి రోడ్డు కాంచనపల్లి గ్రామ శివారులో ఉన్న తిలీళి ప్రాజక్ట్ కాలువ బ్రిడ్జి పై ఇరువైపులా సేఫ్టీ గోడ లేనందున తరుచూ అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ గుర్తించి సంబంధిత అధికారులుతో ప్రమాదాల నివారణకు ఇరువైపుల గోడ నిర్మించటం జరిగింది. అలాగే మునుగోడు నుంచి నార్కట్పల్లి ఆర్ బి రోడ్డులో గల సింగారం గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద బావిలో వాహనాలు పడి ప్రమాదాలు జరుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో బావిని పూడిపించి ప్రమాదాలు జరగకుండా నివారణా చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే మాల్ నుంచి మల్లేపల్లి రాష్ట్రీయ రహదారి పై తొమ్మిది మూల మలుపుల వద్ద కంపచెట్ల ఉండడం వాహన దారులకు వల్ల కనిపించక పోవడం కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతుండగా అట్టి ప్రదేశాన్ని గుర్తించి సంబంధిత అధికారులతో తొలగించడం జరిగింది. అలాగే మల్లపల్లి నుంచి కొండబీమన పల్లి ఉన్న జాతీయ రహదారి పై మూల మలుపుల వద్ద ఉన్న కంపచెట్లు తొలగించి మరియు వేగా నియంత్రణ చర్యలు,చూచిక పలకలు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఇంకా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఈ సందర్భంగా తెలిపారు.




# క్రీడలతో మానసిక ప్రశాంతత

### దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక



**డిండి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** క్రీడా పోటీల ద్వారా యువతలో దేహ దారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్య క్రమంలో భాగంగా డిండి మండల పోలీస్ శాఖ తరపున మండలంలోని యువతకు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యపై, క్రీడలపై దృష్టి సారించి మంచి ఉన్నత విద్యావంతులుగా, మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన చెరుకుపల్లి టీం కి మొదటి బహుమతిగా రూ 5,116, రెండవ బహుమతి డిండి జాలి బాయ్స్ టీం కి, రూ. 2,500/ మూడవ బహుమతి నగరదుబ్బ కి రూ 1,500/ లను దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో సిఐ సురేష్, ఎస్.ఐ రాజు, ఎంఈఓ గోపియానాయక్, వివిధ గ్రామాల యువకులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

### జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

**నల్గొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 9** పోరాటాల పురిటి గడ్డ లో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి ళీనీ। జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్నల్గొండ జిల్లా కేంద్రం లోని దొడ్డి కొమురయ్య భవనంలో ఫిబ్రవరి 19 ,20 తేదీలలో నల్లగొండ పట్టణ కేంద్రంలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆకారపునరేష్ కంభంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్య లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చించి గత సంవత్సర కాలం పాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యార్థి ఉద్యమాలను నెమరు వేసుకుంటూ సాధించిన విజయాలు జరిగిన లోటుపాట్లను అధిగమించడం కోసం భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. ఈ నల్గొండలో జరిగే జిల్లా మహా సభలకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు సుమారు 200 మంది ఈ మహాసభల్లో పాల్గొనబోతున్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఇటీవల



కాలంలో అనేక ఉద్యమాలు నిర్వహించిది ముఖ్యంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు మెస్ కాస్మోటీ ఛార్జీలు పెంచాలని నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర లు నిర్వహించడం జరిగింది.వసతి గృహ విద్యార్థులకు సొంత భవనాలు కట్టిం చాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరుగు తున్న ఫుట్పాయిజనలపై మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కై జిల్లా కలెక్టరేట్లో విద్యార్థి మహాగర్జనలు, క్లాక్ టవర్ సెంటర్లో దీక్షలతో ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్య క్రమాలు నిర్వహించడం జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి విద్యా రంగంలోకి మతోన్మాద కషాయి కరణ భావజాలను తెప్పించడం కోసం విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడంఎంత వరకు కరెక్ట్ నరేంద్రమోడీ కంకణం కట్టుకున్నారు. విశ్వ విద్యాలయాలను తన గుప్పిట్లోకి తెచ్చు కునేందుకు గీబిదిని తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విద్యా వ్యత్రేయక విధానాలపై భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు కావాలి కాంగ్రెస్ కావాలని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటాయి చేతలు గడప దాటడం లేదన్నట్టు రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ విడుదల చేయకుండా విద్యార్థులు జీవి తాలతో చెలగాటమాడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తదైననైనా పేద మధ్యతరగతి విద్యార్థుల స్కాలర్షిప్స్ వస్తాయని ఆశపడిన విద్యార్థులకు నిరాశే మిగిలిందని అన్నారు. భవిష్యత్తులో నల్లగొండ జిల్లా విద్యారంగం అభివృద్ధి కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సమరశీల రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కొంచెం కావ్య నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, నల్గొండ డివిజన్ ఉపాధ్య క్షులు కిరణ్, సాయి ,స్పందన ,సిరి,పావని, మున్నాప్రశాంత్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం.. రమణీయం..

# శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం


### ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా కమనీయంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా గత అయిదు రోజులు గా కార్యక్రమాలు జరుగుతుండగా శనివారం రాత్రి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం, కల్యాణ మండల స్థావన, పందిరి పూజ, గోపూజ, శ్రీలక్ష్మీ నారాయణస్వామి పారాయాణం, అనంతరం ఉత్స వమూర్తులకు పంచామృతాబి .షేకం. వడిబియ్యం కలుపుట, స్వామివారికి ఎదుర్కోళ్లు, సాయంత్రం గరుడ ముద్ద వేయుట, అనంతరం స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించి అన్నదానం నిర్వహించారు.



**అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి...**

మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. స్వామి వారికి కల్యా జోత్సవ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ సత్తమ్మ దంపతులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, బీరెల్లి ప్రసాద్, పనస సైదులు, బెల్లి సుధాకర్, నల్లమాద సైదులు, చౌగోని జనార్ధన్ గౌడ్, మంగదుడ్ల వెంకన్న, రాచకొండ యాదయ్య, కళ్లెం నాగేశ్వరరావు, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నగా ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, గౌరవాధ్యక్షులు మీలా వేణుమాధవ్, కమిటీ సభ్యులు కాపుగంటి గోపి, కడవేరు మల్లికార్జున్, మీలా రఘు, ఇల్లెందుల గోపీనాథ్, ఒరుగంటి రమేష్, ఒరుగంటి హరిబాబు, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, కొల్లూరు శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి విరాళం

**నార్కట్పల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా మాజి సర్పంచ్ కొండూరు శంకర్ గౌడ్ రూ.1,01,116/- విరాళం అంద చేశారు. ఆయన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబానికి శ్రీరామచంద్రుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నారు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు.



# వైభవంగా సీతారాముల ఎదుర్కోళ్ల ఉత్సవం

మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీసీతా సమేత రామచంద్రస్వామి లక్ష్మణ హనుమా ఆలయంలో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భా గంగా ఆదివారం స్వామివారికి, అమ్మవారికి వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, ఎదుర్కోళ్ల ఉత్సవములు, రామాయణ హవనము, మూలమంత్ర హోమము లు, పరివార హోమములు, నిత్యపూర్ణాహుతి, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణములు, మహాకుంభ ఆరాధనలు, ద్వారతోరణపూజలు, మంగళహారతులు, దైవ నామ స్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. చెరుకువాడ పద్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటల పై ఆశీనులు కాగా ఈ కార్య క్రమాల్లో జనరల్ మేనేజర్ సీతారామిరెడ్డి దంపతులు, సెక్యూరిటీ



డీజిఎం, ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు, భాస్కరాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యత కల్పించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

అసియా ఖండంలోనే అత్యధిక రైస్‌మిల్లులు గల ప్రాంతంగా పేరున్న మిర్యాలగూడ పట్టణంలోని రైస్‌మిల్లులలోని పనుల్లోస్థానిక కూలీలకే ప్రాధాన్యత కల్పించాలని పట్టణ అధ్యక్షులు పొనుగోటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. టిఎన్‌టియుసి అనుబంధ సంఘంది మిర్యాలగూడ ఫార్‌బాయిల్డ్ మోడ్రన్ రైస్‌మిల్, అయిల్, దాల్‌మిల్ వర్కర్స్ (దినసరి కూలీల) యూనియన్ అధ్వర్యంలో నిర్వహించినసమావేశంలో సంఘం ముఖ్య సలహాదారు ముక్కెర అంజిబాబుయాదవ్‌తో కలిసి అయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని కూలీలను కాకుండా ఇతర రాష్ట్ర కూలీలకు పనుల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారని, పని ప్రదేశంలో కనీస మౌలిక వసతులు



లేవని, ప్రతి సెక్షన్‌కు సరిపడా కూలీలను పెట్టాలని డిమాండ్ చేశారు. పనుల్లో భద్రతతో పాటు, ప్రమాదబీమా, పనికి తగ్గ వేతనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, పిచ్చయ్య, చెన్నయ్య, మోహన్‌రెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు ఉత్తమ అవార్డులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు, గనులలో పాటిస్తున్న ఉత్తమ పద్ధతులకు, పర్యవేక్షణకు, కార్పోరేట్ రెస్పాన్‌బిలిటీ సేవా కార్యక్రమాలకు ఆదివారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైద్రాబాద్ రీజియన్ వారు శంషాబాద్‌లో నిర వ్వహించిన 30వ గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్సవాల ముగింపు సభలలో ఉత్తమ అవార్డులు, వివిధ విభాగాల 10 బహుమతులను ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ టి.ఎన్.శర్మ చేతుల మీదుగా మై హోం టెక్నికల్ డైరెక్టర్ నారంగ్, చంద్రశేఖర్ పాండ్యేలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జనరల్ మేనేజర్‌శ్రీనివాసరావు, అప్పలరాజు, సూర్యనారాయణరాజుతోపాటు పలువురు ఇండియన్ బ్యూరోఆఫ్ మైన్స్ అధికారులు, మై హోం అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**దామరచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

దామరచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శిఖమ్మంపాటి శంకర్ కోరారు. అదివారం స్థానిక మండలకేంద్రంలో మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిగా అయనహాజరై మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా విధానాన్ని పక్కనబెట్టి అశాస్త్రీయ విద్యావిధానంతో పేద విద్యార్థులకు విద్యను దూరంచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. బకాయిలో ఉన్న పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ ఇప్పటి వరకు విడుదల చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజనం అమలు చేయకుండాకాలయాపన చేస్తుందన్నారు. స్థానిక బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం త్వరగా పూర్తి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బాగాంధీపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలకు మెను పెంచాలని డిమాండ్ చేశారు.




అనంతరం 11 మందితో నూతన కమిటిని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీకాంత్, వీరన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిఎర్రానాయక్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్, నాయకులు న్యూమాన్, అఖిల్, బన్నీ, కిరణ్, సంపత్‌కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు

## సంఘం బలోపేతానికి కృషి చేస్తా గోవర్ధనాచారి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్వర్ణకార సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా ప్రధానకార్యదర్శి యినుగుర్తి గోవర్ధనాచారి అన్నారు. అదివారం మండల అధ్యక్షులుశిరసనగండ్ల ఈశ్వరాచారి అధ్యక్షతన విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘాల అధ్వర్యంలో నూతనంగా జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన గోవర్ధనాచారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా కన్నెకంటి శ్రీనివాసాచారి, కోశాధికారిగా జనార్ధనాచారి, ముఖ్య సలహాదారులుగా రామాచారి, కన్నెకంటి ఉపేంద్రాచారి, పిచ్చయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడోజు శ్రీనివాసాచారి, కాంతోజు రామాచారి, కూరెళ్ల మట్టయ్య, ఏడుకొండలు, పెద్దయ్యాచారి, రమేష్, నరేంద్రాచారి, రవీంద్రాచారి, యాదగిరి, బిక్షంచారి తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు

మఠంపల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు సాగిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో అమరవీరుడు కోలాహలం పున్నరాజు 37వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం ఈప్రాంతంలో అణగారిన వర్గాల, పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మరువలేని నాయకుడు పున్నం రాజు అన్నారు. ఈప్రాంతంలో కార్మిక, కర్షక పోరాటాలు దళిత, గిరిజనుల హక్కులకై పోరాటాలు సాగించి, పార్టీ అభివృద్ధికి తోడ్పడిన నేత అన్నారు. నాడుహుజూర్నగర్ తాలూకాలో పార్టీ లో క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి, అరిబండి లక్ష్మీ నారాయణలతో పనిచేశారన్నారు. వారి స్ఫూర్తితో నేడు పోరాటాలు సాగిస్తున్నామన్నారు. నేడు దేశంలో బిజెపి మతోన్మాదం, మనువాదం తీసుకురావాలని, సమైక్యస్ఫూర్తిని దెబ్బతీస్తున్న ఈతరుణంలో నికరంగా వాటికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుంది సిపిఐ(ఎం)అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, మాజీ సర్పంచులు కోలాహలం విశాలాంధ్ర, కోలాహలం కృష్ణంరాజు, కోలాహలం పద్మ, కోలాహలం లక్ష్మీ నరసింహ రాజు, యల్లావుల నాగయ్య యాదవ్, కొత్తూరు వెంకన్న, ప్రకాష్, కాశయ్య లచ్చయ్య, లక్ష్మణ్ రాజు, రామరాజు, పాతకోటి, రాము, కుక్కల శీను, హర్యానాయక్, ఎస్కే సైదా, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50వేల అర్థిక సహాయం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణానికి చెందిన డిసిఎం డ్రైవర్ చాంద్‌పాషా ప్రమాదవశాత్తు నెల రోజుల క్రితం మృతి చెందారు. అయన కుటుంబానికిపట్టణ డిసిఎం యూనియన్ డ్రైవర్లు(సిఐటియు అనుబంధసంఘం) ఉదారత్వంతో అర్థిక సహాయం చేయాలని సంకల్పించడంతో రూ.50వేల అర్థిక సహాయాన్ని సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిఐటియు నాయకులు డబ్బీకార్ మల్లేష్‌ల చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎం యూనియన్ అధ్యక్షులు నాగటి జోసెఫ్‌మౌర్య, ఉపాధ్యక్షులు కొరటికల్ రవి, కోశాధికారిదాస్యం అశోక్, మోర్ల వెంకన్న, సైదులు, అనిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు న్యాయం చేయని కలెక్టర్‌ను బదిలీ చేయాలి

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్‌కు వినతి**

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించలేని జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను కోరారు. ఆదివారం సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అతిపెద్ద గిరిజన జిల్లా అని జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు. గిరిజన జిల్లాలో ప్రజలకు, యువకులకు ఆరద్యంగా నిలువాల్సిన కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నారని ఏ ఒక్క ఫైల్స్ ముందుకు కదలడంలేదని ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవున్నా కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాలో



భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు , లేఅవుట్‌లు చేపడుతున్నా పట్టించుకవోడం లేదని, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టా పాస్‌పుస్తకాల విషయంలో అవకతవకలు జరిగినా సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు. జిల్లాలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నా ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ఫిజులు నియంత్రించడంలో విఫలం చెందారన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో 70కి పైగా ఉద్యోగాలు సంవత్సరం కావోస్తున్నా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. చెరువులను, చెరువు శిఖం భూములు కబ్జాకోరల్లో చిక్కుకున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కబ్జాదారుల వివరాలను ఆధారాలతో కలెక్టర్‌కు వివరించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో కిందిస్థాయి ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్‌కు ఎంతో దూరం నుండి ప్రజలు ఆశతో వచ్చి సమస్య విన్నవించుకుంటే ఏ ఒక్క ధరఖాస్తు కూడా పరిష్కరించబడడం లేదన్నారు. ఆయన వెంట సంఘం పట్టణ అధ్యక్షులు ధరావత్ హాతిరాంనాయక్, వీరన్న, శంకర్, చంద్రు, దేనియా, చందు పాల్గొన్నారు.

# రాములవారి తలంబ్రాల వడ్ల ఊరేగింపు

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: భద్రాద్రి రామునికి ప్రతి ఏటా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారుచేయుటకు శ్రీరామభక్తులు సర్వసన్నద్దమై భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను తయారుచేస్తారు. దానిలో భాగంగా మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి ఉండి భద్రాద్రి రామునికి ప్రత్యేక నిర్వహణలో సాగు వడ్లను తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను ప్రతి యేటా తయారు



చేయడం జరుగుతుందని రామాలయ అర్చకులు సుదర్శన చార్యులు ఆదివారం తెలిపారు. వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను శుద్ధకరణతో శ్రీరామ, జయరామ, నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని రామ భక్తులను కోరారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అర్చక కమిటీ సభ్యులు పెద్దినేని వెంకటేశ్వరరావు దంపతులు, కృష్ణారెడ్డి, కోల్లా వెంకటేశ్వర రావు, సత్తిబాబు, తిరుపతి, వైఎస్ దంపతులు, కొల్లా బోస్, చందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కంఠమహేశ్వరస్వామి వేడుకలు

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం గౌడ కులస్థులు శ్రీ కంఠమహేశ్వర స్వామి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయమే కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి పొట్టేలును బలిచ్చారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రునాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, తాజుద్దీన్, రవీందర్‌రెడ్డి, రాంలాల్, అంబరీష, శ్రీపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రవి, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: బయ్యారం మండలకేంద్రంలో ఫిబ్రవరి 15న జరిగే సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ఆంగోతు శ్రీకాంత్, బానోత్ రాము, జర్పుల శ్రీను, ధరావత్ నాగు, భూక్య రవి, ఆంగోతు ఏసు, బానోత్ గోపాల్, అజ్మీర కోటేశ్వరరావు, బానోత్ రవీందర్, రాంబాబు, రాజేందర్, లక్ష్మణ్, రాజేష్, సునీల్, రమేష్, దేవోజి, రూప్లా, వీరన్న, బావ్‌సింగ్, నాగరాజు, చంటి పాల్గొన్నారు.



## కట్టమైసమ్మ తల్లి ఆలయాన్ని ప్రజల సహకారంతో నిర్మించుకుందాం

**-సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి**

బయ్యారం,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:




మండలంలోని బయ్యారం పెద్దచెరువు కట్టపై గత కార్తికమాసంలో కొంతమంది వ్యక్తులు గుప్తనిధుల కోసం కోట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రజల సహకారంతో పునర్నిర్మించుకుందామని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కట్టమైసమ్మ విగ్రహ పరిసర ప్రాంతాలను రైతులు, నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని పునర్నిర్మించుటకు ఎమ్మెల్యే, మండల ప్రజల సహకారం తీసుకొని పెద్దచెరువు కట్టపై కట్టమైసమ్మ గుడికి పూర్వ వైభవం తెచ్చేలా గుడిని నిర్మించుకొని ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, కట్టమైసమ్మ భక్తులు, పురోహితులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:



మృతు రాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తానంచెర్ల శివారు సపావత్ తండాలో మహబూబాబాద్ జిల్లా సీరోలు ఏకలవ్య పాఠశాలలో నృత్యం చేస్తూ ఇటీవల మృతిచెందిన సపావత్ రోజా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పెండ్లి రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాజుద్దీన్, నర్సింహారెడ్డి, శ్రీపాల్‌రెడ్డిలు ఉన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

మరిపెడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: బాలికలు చదువులో రాణించాలని ముస్లిం మతపెద్దలు మౌలానా అమ్మర్ అబిద్‌లు అన్నారు. ఆదివారం మదర్సా యే ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలికల అరబ్బి పాఠశాలలో దీని ఇల్మ్ పట్ల ఏర్పాటు



చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ దీన్ ఇల్మ్ ప్రాముఖ్యతను వివరించారు. మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాదిక్ పాషా విద్యార్థుల విద్యభ్యాసం, నడవడిక, వారి ప్రవర్తన, మదర్స గురించి వివరించారు. మదర్సా వైస్ ప్రిన్సిపల్ హాఫీజ్ సాజిద్ ఖురాన్ పూర్తిచేసిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. సదర్ సయ్యద్ సర్వర్ మత పెద్దలకు షీల్డ్‌లు బహుకరించారు. వివిధ గ్రామాల నుండి ముస్లిం మతపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం పుర ప్రముఖులు, సీతారాంపురం, హౌసింగ్‌బోర్డు మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విదుల్లో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రజలు గమనించి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

# టోల్ గేట్ వద్ద స్థానికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాత వార్త*

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి టోల్ గేట్ వద్ద 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, ఆదివారం వాహనదారుల పట్ల టోల్ గేట్ యాజమాన్య దోపిడీ విధానాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిల్లేపల్లి ముసి వంతెనపైన నిర్వహించిన రాస్తారోకోను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టోల్ గేట్ యాజమాన్యం స్థానికులకుకూడా 110 రూపాయలు టోల్ ఫీజు వసూలు చేస్తున్నారని, అందుకని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని అన్ని పార్టీల నాయకులను పాత్రికేయులను పిలిపించి వారి సమక్షంలో చర్చలు జరిపి స్థానికులకుఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి వాహనదారులకు ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక ప్రజలకు అనుకూలంగా టోల్ గేట్ యాజమాన్యం స్పందించకుంటే సిపిఐ తో పాటు మిగతా ప్రజా సంఘాలను సామాజిక సంఘాలను స్వచ్ఛంద సేవా సంస్థలు కలుపుకొని నిరాహార దీక్షలు చేపడతామని 48 గంటల్లోగా యాజమాన్యం తమ వైఖరి తెలియజెప్పాలని కోరారు, ప్రజాభిష్టానికి యాజమాన్యం



సానుకూలంగా స్పందించాలని హితవుపలికారు, ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్ష్మి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఎస్.కె మదర్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకుడు పరికె భరత్, తిప్పన ర్నారెడ్డి వంగాల రంజిత్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి వంగాల లక్ష్మీ నరసింహారెడ్డి బొమ్మ కంటి సైదులు, నక్క వెంకట్ గూడ వినయ్ పావని తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో లోకల్ రైస్ మిల్లుల లో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణ లోకల్ రైస్ మిల్లుల లో .గతంలోచేసుకున్న ఒప్పంద ము ప్రకారం హమాలి డ్రైవర్ల వేత నాలు పెంచాలని పాత ఒప్పందం కాల పరిమితి గత సంవత్సరం డిసెంబర్ లో పూర్తి కావడం వల్ల నూతన ఒప్పందం చేసుకొనుట కోసం ముత్తినేని కోటయ్య రైస్ మిల్లు లో రైస్ మిల్లర్స్ యజమాన్యంతో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో చర్చలు జరి పారు. చర్చల్లో వేత నాల విషయంలో ఏకభిప్రాయా నికి రాకపోవడంతో వేతనం ఒప్పంద చర్చలు వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యుసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న నిత్య వసర వస్తువుల ధరలకు అనుగుణంగా నూతన కూలి రేట్లు పెంచాలని కోరారు. ఈ



కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ నాయకులు ముత్తినేని వెంకటే శ్వరరావు పొనుగుపాటి వెంకటే శ్వరరావు, చిన్నం సురేష్, భోగా ల శ్రీనివాస్ రెడ్డి, నోముల సీతా రామయ్య, విశ్వనాథం, శ్రీనివా స్, పారేపల్లి సత్యనారాయణ వెచ్చ మాధవరావు, కాసర్ల రంగయ్య, హమాలి మేస్త్రీలు లింగం ధన మూర్తి, నక్క వెంకటే శ్వర్లు, దారా వీరస్వామి దాసరి వెంకటనారాయణ, కందిబండ శ్రీనివాసు, తదిత రులు పాల్గొన్నారు

# నేడు జరిగే కేంద్ర బడ్జెట్ వ్యతిరేక ధర్నా జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న , సోమవారం హైదరాబా దులో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి పిలుపు నిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆమె మాట్లాడుతూ బడ్జె ట్ నిరుపేద ప్రజల వ్యతిరేకమైం దని కేవలం కార్పొరేట్లకు అను కూలమైన బడ్జెట్ గా ఉందని విమర్శించారు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో జరిగే ఈ ధర్నా లో వేలాదిమంది కార్మి కులు, మేధావులు విద్యార్థు లు,ప్రజలు, రైతు సంఘాల నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేం దుకు నిధులు కోత విధించార ని విమర్శించారు. అలాగే గ్రామీ ణ పట్టణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర



కమిటీ స భ్యులు పల్లె వెంకట రెడ్డి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జూల కంటి విజయ లక్ష్మి, సైద మ్మ కౌలుదార్ల రాష్ట్ర కమిటీ స భ్యులు దుర్గి బ్రహ్మం, ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివే ణి ,ప్రజా సంఘా ల నాయకు లు శీలం వెంకన్న, పంగ వెంకటిపాల్గొ న్నారు.

# పున్నంరాజు స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు

## సిపిఎం పార్టీ మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :*

అమరుల త్యాగాలు మరువలేనివని, వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించుకోవాలని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు . కోలాహలం పున్నంరాజు37వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని వ్యవసాయ కూలీల కూలి రేట్లు పెంపు కొరకు పున్నంరాజు ఎన్నో ఉద్యమాలు చేశారని చెప్పారు. కార్మికుల తరుపున చేసిన పోరాటాలు చేసి అందించిన స్ఫూర్తి, సహకారం మరువలేనిదని కొనియాడారు . రాజకీయాల్లో ప్రవేశించిన నాటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమాలతో నియోజకవర్గాని ప్రభావితం చేసేన నాయకుడిగా నిలిచారన్నారు. పున్నంరాజు ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు పనిచేయాలని వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నివాళులు అర్పించిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, మాదూరి నర్సింహాచారి, నూకల లక్ష్మీనరసింహ, తంగేళ్ల గోపరాజు, వెంగల్ రెడ్డి నారాయణరెడ్డి ,పారుపల్లి శ్రీనివాస్ ,కట్ట చిన్న గోపాలరావు ,నూకల అంజయ్య, వీరయ్య, కోటమ్మ పాల్గొన్నారు.







# పారిశుధ్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి కోరారు, ఆయన ఆదివారం తెల్లవారుజామున నేరేడుచర్ల లో పలు వీధుల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించిన సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందితో పారిశుధ్ధ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు, సిబ్బందితోపాటు ప్రజలు కూడా సహకరించాలన్నారు, మున్సిపాలిటీ వాహనం గృహాల ముందుకు వచ్చిన సమయంలో పంపిణీ చేసిన చెత్తబుట్టల ద్వారా చెత్తను తప్పనిసరిగా అందజేయాలన్నారు, వీధుల్లో గృహాల ముందు విచ్చలవిడిగా చెత్తను వేయకూడదని కోరారు, ఏమైనా సమస్యలు ఉంటే ఆయా వార్డు అధికారులకు గాని మున్సిపాలిటీ కార్యాలయంలో కానీ తెలియచేయాలని అన్నారు ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు

# ఆదివాసుల జీవనానికి భద్రత కల్పించాలి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :*



ఆదివాసుల జీవనానికి భద్రత కల్పించాలని మండల సిపిఐ కార్య దర్శి పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నరమేదాన్ని ఆపి నక్సల్స్ తో చర్చలు జరిపి అడవులలో ప్రశాంత వాతావరణ నెలకొల్పాలని తద్వారా ఆదివాసుల జీవనానికి రక్షణగా నిలవాలని ఆయన కోరారు. నక్సల్స్ పేరుతో ఆదివాసీలను రాక్షసంగా హతవ వారుస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అటవీ సంపదను అంబానీ, ఆదాని వంటి పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని దురుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అడవుల్లో ఉన్న నక్సలైట్లను అతికిరాతకంగా హతమార్చడం క్షమించరాని విషయమని తెలిపారు. భారతదేశానికి గొప్ప రాజ్యాంగం ఉన్నదని ఎవరైనా దేశ వ్యతిరేక, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే భారత రాజ్యాంగం ప్రకారం కోర్టుల ద్వారా వారిని శిక్షించాలి తప్ప ఈ విధంగా మనమేధాన్ని సృష్టించడం తగ్గదని అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో కాపు కాసే సైనికులను విదేశీయులతో సిద్ధం చేసే సైనికులను అడవుల్లో దించి మన దేశ పౌరులైన ఆదివాసులను నక్సల్స్ ను అంత మార్చడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి నక్సల్స్ పై చేస్తున్న నరమెదాన్ని వెంటనే ఆపి ఆదివాస గ్రామాలకు అడవుల్లో నివసించే తెగలకు అండగా నిలిచి వారికి అవసరమైన భద్రతను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ముస్తాబైన సత్తెమ్మ తల్లి దేవాలయం

## నేటి నుంచి మూడు రోజులు జాతర ఉత్సవాలు

సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం, చెరుకుపల్లి, గ్రామాల మధ్యలో నెలకొని ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి దేవాలయం జాతర ఉత్సవాలకు దేవాలయ కమిటీ అధ్యక్షులు నరుకుల్ల అప్పారావ ఆధ్వర్యంలో కమిటీ బాధ్యులు ముస్తాబు చేశారు. దట్టమైన అటవీ ప్రాంతంలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొ నీ ఉన్న సత్తెమ్మ తల్లి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి సన్నిధిలో జాతర ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఉంటారు ఈ ఏడాది కూడా అమ్మవారి వారి సన్నిధిలో సోమ, మంగళ, బుధవారాలు మూడు రోజులకు పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు నరుకుల్ల అప్పారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు అప్పారావు తెలిపారు. అమ్మవారి సన్నిధిలో భోజనశాల చుట్టూ, కోతులు బారిన పడకుండా చుట్టూ మెస్సును ఏర్పాటు చేయడంతో పాటు దేవాలయ గర్భగుడిలో టైల్స్ తో సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఈ మూడు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలైనకిష్టారం చెరుకుపల్లి యాతాలకుంట, అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, లంకపల్లి మండల పాడు సత్తుపల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందుతుంటారు. మూడు రోజులు పాటు జరిగే ఈ జాతర ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిరోజు వివిధ రూపాల్లో అలంకరించి అభిషేకాలు నైవేద్యాలు తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు రాత్రిళ్ళు భక్తు లు తి ల కించటానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలోసాంస్క ృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవాలయ నిర్మాణ ఏర్పాట్లకు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేసిన గ్రామ ప్రముఖులను జాతర చివరి రోజు అయినాబుధవారం నాడు అమ్మవారి సన్నిధిలో దాతలను ఘనంగా సన్మానం చేయుటకు ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.




## గ్రామాలలో పోచమ్మ ఆలయాల వద్ద భారులు తీరిన భక్తులు

గొల్లపల్లి ప్రభాతవార్త : గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలో ని వివిధ గ్రామాల లో చలికాలం చివర,ఎండాకాలం ప్రారంభం సందర్భంగా గ్రామ దేవత పోచమ్మకు గ్రామస్తులు ఉదయత్పూర్వం చలి బోనాలు, ఉదయం వెళి బోనాలు నైవేద్యంగా సమర్పించి చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాల లో భాగంగా ఆదివారం రోజున మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ దేవత పోచమ్మకు చలి, వెళి బోనాలు సమర్పించి చల్లగా చూడు తల్లి అని మొక్కుకున్నారు

## అవి చిరుత పులి అడుగులు కావు... అటవీశాఖ అధికారులు



పెనుబల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాఘోని చెరువు వద్ద పాద ముద్రలు కనిపించడంతో స్థానిక ప్రజలు పులి అడుగులుగా అనుమానించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆదివారం అటవీశాఖ అధికారులు డిఆర్ఓ సురేష్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ కాలు, బీట్ అధికారులు అరుణ కుమారి, ప్రసాద్‌లు పరిశీలించి, చిరుత పాదముద్రలు కాదని నిర్ధారించారు. నక్కలు, వాటి పిల్లలు పాద ముద్రలుగా నిర్ధారించారు. చిరుత పాద ముద్రలు నక్క పాద ముద్రలని తెలపడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ పెనుబల్లి మండలంలోని పులి గుండాల అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచార ఆనవాళ్లు ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని రైతులను, రైతు కూలీలను, స్థానిక ప్రజలను అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఇలాగే ఏమైనా అనుమానాలుంటే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్పై



తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

తల్లాడలోని దగ్గుల భద్రారెడ్డి కుమార్తె మౌనిక వివాహ వేడుకకు ఎస్సై బి. కొండలరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి హాజరై నూతన జంటను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి దుస్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నంబూరి నారాయణరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దాలసెట్టి శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు ఎండి. బహదూర్, జి. నారాయణ,కె. సురేందర్‌రెడ్డి, పిఆర్‌టియు నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, గుర్రం గుణాకర్, కానిస్టేబుల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ కుటుంబరావు మృతి పట్ల సంతాపం

కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన కండక్టర్ మొండ్రు కుటుంబరావు ఆదివారం ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల కల్లూరు అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కండక్టర్ ఆకస్మిక మృతితో అంబేద్కర్ నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు ఉత్తమ అవార్డులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు, గనులలో పాటిస్తున్న ఉత్తమ పద్ధతులకు, పర్యవేక్షణకు, కార్పోరేట్ రెస్పాన్‌బిలిటీ సేవా కార్యక్రమాలకు ఆదివారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైద్రాబాద్ రీజియన్ వారు శంషాబాద్‌లో నిర్వహించిన 30వ గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్సవాల ముగింపు సభలలో ఉత్తమ అవార్డులు, వివిధ విభాగాల 10 బహుమతులను ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ టి.ఎస్.శర్మ చేతుల మీదుగా మై హోం టెక్నికల్ డైరెక్టర్ నారంగ్, చంద్రశేఖర్ పాండ్యేలు అందుకున్నారు.

## మందా కృష్ణ మాదిగను కలిసిన ఏపూరి



తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగను ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, బచ్చలకూర వెంకటేశ్వరరావు, కూరపాటి సునీల్, కొలికపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా మాదిగల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసిన కృష్ణ మాదిగ శ్రమకు ఫలితం దక్కిందని, త్వరలో లక్షలాది డప్పుల కార్యక్రమానికి ప్రతి మాదిగ సోదరుడు డప్పుతో ప్రతి పల్లె నుండి హైదరాబాద్ తరలివెళ్ళటం కోసం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన దేవవరపు సత్యనారాయణ, నాగమణిల కుమారుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.సత్తుపల్లి ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలిచినందున దేవవరపు అభిలాషరావు ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎంపిఓగా సురేష్

తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



తల్లాడ మండల పరిషత్ అధికారిగా వై. సురేష్ బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు పనిచేసిన కొండపల్లి శ్రీదేవి ఖమ్మం రూరల్ మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు తీసుకున్న సురేష్ బదిలీల్లో భాగంగా తల్లాడ ఎంపిఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి సురేష్‌కు స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌విఎంయు కృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, ఏపిఓ కోటయ్య, చిప్పలరాజు, ఆఫీస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.


# నేత్రపర్వంగా ఎదుర్కోలు ఉత్సవం,ఆశ్వవాహన సేవ

### -పాతగుట్టలో అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

### -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*







యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాతగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో ఆదివారం అర్చకస్వాములు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎదుర్కోలు, ఆశ్వవాహన సేవ కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ముందుగా దేవస్థాన అర్చకబృందం ఉదయం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే వేదపారాయణం, మూలమంత్ర, మూర్తిమంత్ర అనుష్ఠానములు గావించారు. ఉదయం 9 గంటలకు హవనం, ఉదయం 11.30 గంటలకు శ్రీస్వామి వారిని అమ్మవారలను అలంకరించి సింహవాహన శేవలో ఊరేగింపు వేడుకను ఆలయ ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా పాంచరాత్రగమానుసారంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యారాధనల అనంతరం వేద పారాయణీకులచే 6 గంటలకు హవనం, నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ప్రముఖమైన ప్రముఖమైన వేడుక అయిన ఎదుర్కోలు ఉత్సవంలో శ్రీస్వామి వారిని, అమ్మవారలను అలంకరించి ఆశ్వవాహనారూఢులను గావించి మేళతాళాలు నడుమ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్కఉలు, యజ్ఞాచార్యులు, అర్కబృందం, పారాయణీకులు అంగరంగ వైభవంగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం పలువురు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవస్థానం ఆవరణంలో సాయంత్రం 4.30 గంటల నుంచి 5.15 గంటల వరకు వీరప్రతాప భజన మండలి (గుండ్లపల్లి) వారిచే భజన కార్యక్రమం అనంతరం 5.15 గంటల నుంచి 6 గంటల వరకు శ్రీ భాగ్యలక్ష్మి భజన మండలి (యాదగిరిగుట్ట) వారిచే భజన కార్యక్రమం, అనంతరం 6 గంటల నుంచి 6.45 గంటల వరకు డీ.ఎస్.శ్రీదేవిచే భక్తి సంగీత కార్యక్రమం అనంతరం 6.45 గంటల నుంచి 7.30 గంటల వరకు సాయి స్నేహ నృత్యాలయ (హైద్రాబాద్) వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

# సమగ్ర పరిశోధనలే సమాజానికి మార్గదర్శకాలు

## సెస్ డైరెక్టర్ ఆచార్య ఈ రేవతి

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ 9వ సమావేశాలలో భాగంగా ఆదివారం పర్యావరణ మార్పుపై పరిశోధకులు తమ పరిశోధన పత్రాలను సమర్పించి చర్చించారు.అనంతరం ముగింపు సమావేశంలో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఈ రేవతి మాట్లాడుతూ ఆర్థిక వృద్ధి మరియు సామాజిక చలనశీలతకు ప్రధాన మార్గం విద్య అయినందున నాణ్యమైన విద్య కై పరిశోధనలు విస్తృతంగా జరగాలన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా కొంత మార్పులు జరుగుతున్నప్పటికీ నాణ్యత మరియు మార్పుకు అనుకూలమైన నైపుణ్యాల లేని స్పష్టంగా కనబడుతుందని అన్నారు.ప్రాథమిక స్థాయిలో సామాజిక దొంతరలు,అసమానతల కారణంగా ఎదురైన అనుభవాలు, ఉన్నత విద్య మరియు ఉపాధి రంగాలలో వారి పరిపూర్ణ ఎదుగుదలకు అడ్డంకులుగా పరిణమిస్తున్నయన్నారు.పేద మధ్యతరగతి మరియు గ్రామీణ జీవితాలలో విద్యా, వ్యయం నానాటికి పెరుగుతున్న దృష్ట్యా ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమాజ గమనాన్ని నిశితంగా పరిశీలిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసినప్పుడే పరిష్కారాలతో పాటు నిష్ణాతులను సమాజానికి అందించగలమన్నారు.అనంతరం ఉత్తమ పరిశోధకులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ పాలక మండలి భేటీలో కొత్తగా మహేంద్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు రాజు,సెస్ ఆచార్యులు డా సురేష్ రెడ్డికి స్థానం కల్పించారు.తదుపరి పదవ సమావేశాలు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్,డెవలప్మెంట్ ఎకనామిక్స్,అగ్రికల్చర్ మార్కెటింగ్,టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ అంశాలపై నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆచార్య కట్ట ముత్యం రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, సెక్రటరీ ఆచార్య వెంకటేశ్వరరావు,డా కెవి శశిధర్,డా జి పందరయ్య,డా సైదులు వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్‌రెడ్డికి నివాళులు అర్పించిన బత్తుల ఉషయ్య

*నార్కట్‌పల్లి ఫిబ్రవరి 9 ప్రబాతవార్త*

మండలంలోని మాధవ ఎడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలుగుబెల్లి అశోక్ రెడ్డి అకాల మరణం చెందారు.ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అతని కుమారుడు అలుగుబెల్లి రాజశేఖర్ రెడ్డి ధైర్యంచెప్పి, సానుభూతి తెలియజేశారు నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య.నివాళులు అర్పించిన వారిలో గ్రామ అధ్యక్షులు సింగిరెడ్డి దామోదర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు సోమ యుగేందర్ రెడ్డి ,ఎడమ సత్తయ్య ,కొప్పు నాగరాజు, గుర్రం సత్యం ,గొడ్డటి మల్లేష్ ,కర్రే యాదయ్య ,పంగ రమేష్, జాల ఐలయ్య, ఎడమ సత్తయ్య, ఎర్ర రవీందర్ తదితరులు ఉన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని తిలక్ నగర్ కాలనికి చెందిన లింగం శ్రీను (48) ఆర్థిక సమస్యలతో తట్టుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి ముత్తయ్య ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కూలీ పనులు చేసుకుంటూ జీవించే లింగం శ్రీను ఈ మధ్యన నూతనంగా ఇల్లు నిర్మించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివా రం మధ్యాహ్నం 2 గంటల సమ యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోవడం జరిగిందన్నారు మృతునికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారని, కుమారుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

*నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సాగర్ల సైదులు తన వంతు విరాళంగా రూ.10,000/- అందజేశారు.ఆలయ నిర్మాణానికి సహకిరించినందుకు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పాఠశాల నుంచి ఆలస్యంగా వచ్చాడని చావబాదిన తండ్రి

**ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కొడుకు భానుప్రసాద్ మృతి**
**అంత్యక్రియలను అడ్డుకున్న పోలీసులు..**
**పోస్టుమార్టం అనంతరం ఆరెగూడెంలో**
**ముగిసిన బాలుడి అంత్యక్రియలు**

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

పాఠశాల నుంచి ఆలస్యంగా ఇంటికి వచ్చాడన్న అక్కసుతో కొడుకును కన్న తండ్రి చావ బాదిన సంఘటన చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆరెగూడెంకు చెందిన కట్ట సైదులు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని బంగారిగడ్డ ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య నాగమణితో పాటు ముగ్గురు కుమారులు కలరు. చిన్న కుమారుడు కట్ట భానుప్రసాద్(14) స్థానిక అన్నా మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాల వార్షికోత్సవం కావడంతో ఇంటికి ఆలస్యంగా వచ్చాడు. అప్పటికే వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి సైదులు మద్యం మత్తులో తూలియాడుతూ ఆలస్యంగా వచ్చాడని కొడుకుని చావ బాదాడు. దెబ్బలను భరించలేక బయటికి వెళ్లిపోయిన కుమారుడు కొద్ది సేపటి తర్వాత తండ్రి కోపం తగ్గిందని తిరిగి ఇంటికి వచ్చాడు. తిరిగి మళ్లీ కొట్టడంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించి వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆసత్రిలో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని అంత్యక్రియల



కోసం ఆరెగూడెంకు తరలించారు. అదే రాత్రి అంత్యక్రియలను నిర్వహించేందుకు స్మాశాన వాటికకు వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను ఆడ్డుకున్నారు. తండ్రి కొట్టడంతోనే భానుప్రసాద్ మృతి చెందాడని సామాజిక మాద్యవాల ద్వారా తెలుసుకున్న పోలీసులు చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ గ్రామస్తులు, కుటుంబ సభ్యులను ఒప్పంచి పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనికావేశంతో తండ్రి కొట్టడంతోనే చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందాడన్న విషయం ఆరెగూడెంలో దావహానంలా వ్యాపించడంతో తండోపతండాలుగా ప్రజలు మృతుని నివాసానికి చేరుకున్నారు. మృతుని తల్లి రోధనలను చూసి ప్రతి ఒక్కరు కన్నీళ్ల పర్యాంతమయ్యారు. పోస్టుమార్టం అనతంరం ఆదివారం ఆరెగూడెం గ్రామంలో అశృనయనాల మధ్య భానుప్రపసాద్ అంత్యక్రియలు ముగిశాయి. కాగా మృతుని తల్లి నాగమణి ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామని ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.




# క్రీడలు శరీర ధారుఢ్యానికి ఉపయోగపడతాయి

రామన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త




తైక్వోండాతో చిన్నతనం నుండే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా వారికి శరీర ధారుఢ్యానికి ఉపయోగపడుంతుందని తైక్వోండో చీఫ్ ఎగ్జామినర్ పట్టెడి సుధాకర్, విన్‌మార్గ్ కంపనీ డైరెక్టర్ ఎం.గోపీనాద్‌లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తైక్వోండా క్రీడాకారులకు నిర్వహించిన కలర్ బెల్ట్ టెస్ట్‌లో విద్యార్థులకు బెల్టులను అందజేసి వారు మాట్లాడారు. 36మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొనగా 13మంది ఎల్లో బెల్ట్‌లను, ఎడుగురు ఎల్లో 1 విభాగంలో 13మంది, ఎడుగురు గ్రీన్ బెల్టులను, ఇద్దరు గ్రీన్ 1 విభాగంలో, బ్లూ బెల్ట్‌ను ఒకరు సాధించినట్లు వారు పేర్కొన్నారు. క్రీడారంగంలో రాణించి సర్టిపికేట్లు సాధించిన వారికి ఉన్నత చదువుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు పి.ఉపెందర్, పి.ఫనీంద్రకుమార్‌లు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పనిచేయాలి

## :పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. లక్కారంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ అద్యక్షతన జరిగిన యువజన కాంగ్రెస్ మండల స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే కోమటిడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బుర్ర శివకుమార్,



పబ్బు శేఖర్‌గౌడ్, బండి రాజు, గౌస్ ఖాన్, దొడ్డి శివశంకర్, చింతల రాజు, ముప్పిడి కృష్ణ చైతన్య, చౌట లింగం, నెల్లి గణేష్; గట్టు సాయి, వర్కాల రాము, మోట మహేందర్, ఆవుల రాజు, ఏలె మురళీకృష్ణ, పబ్బతి వెంకటేశంగౌడ్, సామకూర మధు తదితరులున్నారు.

# కోలాహలంగా మారిన పాఠశాల ఆవరణం

,ఎండపల్లి, ప్రభాతవార్త,




ప్రతి ఒక్కరి నిజ జీవితంలో మిత్రుల పాత్ర కీలకం ఆట పాట, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా, మేమున్నాము అంటూ ధైర్యం చెప్పే ఒక స్నేహం. ఆనందం, బాల్యం,జ్ఞాపకాలు, తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో మండలంలోని పాత గూడూరు లోని ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత గూడూరు పాఠశాలలో 200102 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగగా మారింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచారిని లుగా కొందరు, తమ మిత్రులను కలవాలనే ఉద్దేశంతో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. విచ్చేసిన ఆ తొలుత ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,గురువులు ధర్మారావు, భద్రయ్య, రాజిరెడ్డి, మూర్తి, అంజయ్య, రాజేశ్వర్, చారీ,అలాగే ఆ విద్యా సంవత్సరం చివరి ప్రధానోపాధ్యాయులు ఆనందరావు లను,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రేణులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖాముఖి

రాజాపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

జపేట మండల కేంద్రంలో ఎన్ కే కన్వెన్షన్ హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నా ని, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలో పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలను కొన్ని పార్టీలు



అయోమయాన్ని గురి చేస్తున్నా యని రాజపేట మండలం ఒక క్రమశిక్షణగల నాయకత్వం తో ముందుకు వెళ్తున్నామని, ఏదేమైనా ఆలేరు అభివృద్ధి తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్స్‌పాల్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

రామన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త

మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థినుల తల్లిదండ్రులు మూకుమ్మడిగా ఆదివారం పాఠశాల ఎదుట తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినుల తల్లిందండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల బాగోగులు తెలుసుకోవడానికి ఫోన్ చేసినా కనీసం రిసీవ్‌కూడా చేసుకోడని, వారిని చూడడానికి వచ్చినా లోపలికి రానివ్వడని వచ్చిన తల్లిదండ్రుల పట్ల దురుసుగా వ్యవహరిస్తాడని ఆరోపించారు. ఏళ్ళ తరబడి కనీసం పేరెంట్స్ సమావేశాలు నిర్వహించడం లేదని, విదార్ధినుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఎవరైనా తల్లిదండ్రులు ప్రిన్స్‌పాల్‌ను నిలదీసి మాట్లాడితే వారి పిల్లలను టార్గెట్ చేసుకుని వారిని



ఇబ్బందులకు గురిచేస్తుంటాడని వివరించారు. కొన్నిసార్లు విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వచ్చిన సందర్భాల్లో సంబందించిన ఉపాధ్యాయురాలికి చూపిస్తే మీరు ఇంటిదగ్గర ఇంతకంటే మంచి భోజనం చేస్తారా... ఏంకాదు తినేయండని దురుసుగా సమాధానం ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబదిత ఉన్నతాధికారులు ప్రిన్స్‌పాల్ వ్యవహారశైలి పట్ల విచారణ చేపట్టి విద్యార్ధినుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు

## రైతుల నమ్మకాన్ని వమ్ము చేయొద్దన్న సట్టు

*రాజాపేట, ఫిబ్రవరి 9*

గత 26 రోజుల నుండి రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో సాగునీటి కోసం నిరసన కార్యక్రమాలు తెలియజేస్తూ ఆదివారం రాజపేట గ్రామంలో రైతు జేఏసీ తరపున ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. . కాగా ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గతంలో వేసిన టెండర్ ను రద్దుచేసి కొత్తగా టెండర్ వేసి పనులు ప్రారంభించాల్సి వస్తుందని అందుకు కొంత ఆలస్యమవుతుందని తెలిపారు. ఇట్టి సమాధానం విన్న రైతులు జేఏసీ నాయకులు సంతృప్తి చెందలేదు. జేఏసీ మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు మాట్లాడుతూ గతంలో మూడుసార్లు డెడ్ లైన్లు పెట్టి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని గడువు తేదీని బీర్ల ఐలయ్యకు గుర్తు చేశారు. వాయిదాలు వేయడం వల్ల రాజపేట మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కడుపులో తలపెట్టిన జేఏసీ మండలాధ్యక్షులు ఎర్రగోకుల అధ్యక్షులు వెంటనే సాగునీరు అందిస్తే ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుదామని, నీటి కోసం ప్రాధేయ పడ్డారు. రైతుల కోసం తమ ఆరాటమని సట్టు తిరుమలేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ



కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్లఉపేందర్, రాజపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదె వీరేశం, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, బిజెపి నాయకులు జన్న సిద్దులు, అంకతి వెంకటేష్, రేగు ఎల్లయ్య, హమాలి సంఘం అధ్యక్షుడు రేగు శ్రీశైలం, బండి సిద్ధులు, బుగ్గ నరసింహులు, కర్రె కిష్టయ్య, ఎమ్మ బాలరాజు, గౌడ బాలరాజు, దయ్యాల రవి, గొల్లన రవి, కొమురయ్య, బాలయ్య, నర్సింలు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యల పాల్గొన్నారు

## ఐఎన్‌టియుసి నాయకులు చిట్యాల అమర్‌నాథరెడ్డి జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాస గృహంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిట్యాల అమర్‌నాథరెడ్డి కేక్ కట్‌చేసి పంచి పెట్టి నాయకులతో ఆయన జన్మదిన వేడుకలు ఆనందంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చిట్యాల అమర్‌నా థరెడ్డి భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి కోదాడ ఎమ్మెల్యే నలమాదఉత్తమ్ పద్మావతిరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలను కలుసుకొని వారి ఆశీర్వాదం, అభినందనలు అందుకున్నారు. ఈ



కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జక్కుల మల్లయ్య, ఆదెర్ల శ్రీ నివాసరెడ్డి, కోలపూడి యోహాన్, మేళ్లచెరువు ముక్క వెంటి, జక్కుల శంభయ్య, గుండా రా ంరెడ్డి, యడవెల్లి వీరబాబు, కోడి ఉపేందర్, అజ్మతుల్లా, కందుల వెంకటేశ్వర్లు, కందు కూరి రాము, షేక్ హనీఫ్, ముస్తఫా, రవి, దుగ్గి వర్మ, చిలక సైద తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా పచ్చిపాల సుమతి

*మద్దిరాల/ ఫిబ్రవరి 9: ప్రభాత వార్త*



: తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా పచ్చిపాల సుమతి నియామకం జరిగిందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగాడ అనురాధ గార్ల సమక్షంలో ఆదివారం నియామక పత్రం వారు అందజేశారు. పచ్చిపాల సుమతి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు చేసినందుకు గాను పార్టీ గుర్తించి మరొక సారి నాకు బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ, రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



బడివదిలి బతుకుబాట పట్టి 30 ఏల్లు అవుతుంది. బతుకు బాట వదిలి ఒకరోజు బడిబాట పట్టి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవాలన్న ఉద్దేశంతో ఆదివారం జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1994–5 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేవసుకుంటూ రోజంతా ఉత్సవంగా నిర్వహించుకున్నారు. నాటి గురువులు పి.విజయరావు, సత్యనారాయణరెడ్డి, పురుషోత్తమరాజు, వేణు, సలీమా, వనమా నాగభూషణంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి పరామర్శ

*తుంగతుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



తుంగతుర్తి మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపాక రామచంద్రు ను ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పరామర్శించారు. రామచంద్రు తండ్రి పోలేపాక బిక్షం ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి బిక్షం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుండ గాని మహేందర్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, ఎల్సోజు నరేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్ రావు, కలకొట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అమరేందర్, దాసరి మల్లేష్, మధు, సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చౌటుప్పల్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



నల్లగొండ పర్యటనకు వెళ్తున్న కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఆదివారం చౌటుప్పల్‌లో బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఇటీవల ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు భిక్షంగౌడ్, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, మునగాల తిరుపతిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు అశోక్, మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె నాగరాజు, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, పాలకుర్ల జంగయ్య, దాసోజు బిక్షమాచారి, రామనగోని దీపిక శంకర్, పిల్ల బుచ్చియ్య, చినుకని మల్లేశం, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కడవేరు పాండు, వనం ధనుంజయ్య, చీకూరి ప్రభాకర్, వెంకటేశం, శివప్రసాద్, కొండపురం దుర్గయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, మలిగె రవి, బాతరాజు ప్రవీణ్, ఇటుకాల దామోదర్‌రెడ్డి, బత్తుల మహేష్ తదితరులున్నారు.

## లింగోజిగూడెం బెల్టు షాపులో మద్యం పట్టివేత

*చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని లింగోజిగూడెంలోని పిట్టల నర్సింహా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్టు షాపులో ఆదివారం పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు రూ.5 వేల విలువచేసే అక్రమం మద్యంను పట్టుకుని సీజ్ చేసినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

## భరత్ చంద్ర కుటుంబానికి అండగా ఉంటా

### మాజీ ఎంపిటిసి కవిత విద్యాసాగర్

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*

నిరుపేద కుటుంబానకిఅ చెంది చదువుకోవడానికిఅ తీవ్ర ఇబ్బందులు పడుతున్న భరత్‌చంద్ర విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటానని గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. ఆదివారం భరత్‌చంద్ర కుటుంబాన్ని కలిసిన ఆయన సైకిల్ కొనుగోలు నిమిత్తం సమకూర్చిన రూ.10 వేలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యరకమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ గద్దం మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు కడ్తాల కిషన్, మాజీ ఉప సర్పంచ పొలెం వీరేశం, మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ తదితరులున్నారు.



## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ చిన్న చూపు

*రాజాపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు న్యాయం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ పదవి వచ్చే ఎన్నికల్లో బీసీలకే కేటాయించాలని అన్ని పార్టీల బిసి నాయకులు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఓసిలతో సమానంగా అంతకంటే ఎక్కువగా వివిధ పార్టీల బీసీ నాయకులు స్వచ్ఛంద సంస్థల వారు ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ జెడ్పి చైర్మన్ పదవి కోసం ఆశపడి ఎదురు చూసి అనేకమంది బీసీ నేతలు నిరాశకు గురయ్యారు. ఇంకా గురవుతూనే ఉన్నారు. బీసీలకు పట్టం కడతాం, వారి జనాభా ప్రాతిపదికన గుర్తిస్తాం, అవసరమైన పదవులను అందించి గౌరవిస్తామని చెబుతూ కేవలం మైకులకు పేపర్లకే పరిమితమైనట్లు ఉన్న ఆరోపణలను నిజం కాదని నిరూపిస్తూ బీసీలకు జెడ్పి చైర్మన్ పదవి దక్కే విధంగా రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న 17 మండలాల్లో ఎక్కువ మండలాలు 8 ఉన్న ఆలేరు నియోజకవర్గం నుండి జెడ్పి చైర్మన్ ను ఎంపిక చేసుకుంటే పార్టీకి గౌరవంతో పాటు బీసీ ప్రజల్లో నాయకుల్లో నమ్మకం ఏర్పడుతుంది. అదే సమయంలో అనేక సంవత్సరాలుగా ప్రజలకు పార్టీకి సేవలు అందిస్తున్న బీసీ నేతలకు సరైన గౌరవం దక్కినట్లు అవుతుంది. బిసి నాయకులలో సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తూ సమస్యలు పరిష్కారం చేస్తూ ఆలేరు నియోజకవర్గంలోనే మొదటి వరుసలో ఉన్నారు. . తనదైన శైలిలో నియోజకవర్గంలోని తన పనిచేస్తులతో పార్టీ కార్యకర్తలు నాయకులతో తన సోదరుడు బీర్ల ఐలయ్య నియోజకవర్గ రికార్డు స్థాయిలో 50వేల మెజార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారిలో మొదటి స్థానంలో బీర్ల శంకర్ నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ బీసీలకు కేటాయిస్తే బిర్లా శంకర్ తోపాటు అధికార కాంగ్రెస్ పార్టీలో, ఇతర పార్టీలలో బీసీ నాయకులు సేవ చేసే వ్యక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం కలుగుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అందులో ఆలేరు నియోజకవర్గం కు ఆకాశం ఇస్తే అధిక మండలాలు ఉన్న నియోజకవర్గానికి ప్రాధాన్యత కలిగించినట్లు అవుతుందని సంపూర్ణ న్యాయం జరుగుతుందని ప్రేమ ఒక్కటే నియోజకవర్గ బీసీ ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేస్తారు. అధికార కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని కూడా పార్టీలకతీతంగా అభినందిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు నియోజకవర్గంలో 8 జెడ్పిటిసిలు భువనగిరి నియోజకవర్గం లో నాలుగు తుంగతుర్తికి 2 రామన్నపేటకు చెందిన ఒక జెడ్పిటిసి మునుగోడు నియోజకవర్గంలో ఒకటి జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. జెడ్పీ చైర్మన్ బీసీకి కేటాయిస్తూ ఈ క్రమంలో అధిక ఓట్లు అధిక సీట్లున్న ఆలేరు నియోజకవర్గం కు అవకాశం ఇచ్చి ఆలేరు బీసీ నాయకులకు గౌరవించాల్సిన అవసరం ఉంది. ఉన్నత పదవులన్నీ భువనగిరి నియోజకవర్గానికి గతంలో రావడం జరిగింది ఈసారి ఆలేరుకు అవకాశం వస్తే ప్రజలకు సేవ చేయడానికి తాను ముందున్నానని బిర్లా శంకర్ తెలిపారు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఈసారి బీసీలకే కేటాయించాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి బీసీలకు ప్రాధాన్యత తగ్గడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఉన్నత పదవులన్నీ భువనగిరి నియోజకవర్గానికి చేకూర్చడం జరిగింది ఈసారైనా జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఆలేరు నియోజకవర్గం కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ఆలేరు నియోజకవర్గ మొత్తం 8 మండలాలు ఉన్నాయి అత్యధికంగా అక్కడి నుండే జిల్లా పరిషత్ చైర్మన్ కు ఓట్లు వేయాల్సి ఉంటుంది జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా ఆ నియోజకవర్గానికి ఇస్తేనే బాగుంటుందని ఆ మండలాల వారి వాదన.

## బీర్ల ఐలయ్య సమాధానం పట్ల అసంతృప్తి చెందాం

*రాజపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*



రాజపేట మండలానికి సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన సమాధానంతో రాజపేట మండల రైతుల్లో నిరాశ అసంతృప్తి వచ్చిందని సాగునీరు సాధించేవరకు, 15వ, ప్యాకేజీ నేటితో రైతుల కాళ్లు కడిగే వరకు రాజపేట మండల రైతు జేఏసీ విశ్రమించ బోధని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ స్పష్టం చేశారు. ఆదివారం రాజపేటలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీర్ల ఐలయ్యకు రైతు జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన అనంతరం జేఏసీ సభ్యులు రైతులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.. రాజపేట మండలానికి సాగునీరు రావాలంటే ఆషామాషీ కాదని, ఖర్చుతో కూడినదని బీర్ల ఐలయ్య చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత మాట మార్చడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. వెంటనే 15వ, ప్యాకేజీ ద్వారా కాలేశ్వరం నీరు తో గొలుసు కట్టు చెరువులన్నీ నింపి మండలానికి సాగునీరు అందిస్తే అదే నీటితో బీర్ల ఐలయ్య కాళ్లు కడుగుతానని జస్వంత్ అన్నారు. రైతులను ప్రజలను మోసం చేయడం బీర్ల ఐలయ్యకు తగదన్నారు. సాగునీరు వచ్చేవరకు తమ పోరాటం ఆగబోదని తేల్చి చెప్పారు. మండలానికి సాగునీరు విషయంలో బీర్ల ఐలయ్య చేతులెత్తేయడం ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకర్లఉపేందర్, రాజపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, బిజెపి నాయకులు జన్న సిద్ధులు, అంకతి వెంకటేష్, రేగు ఎల్లయ్య, హమాలి సంఘం అధ్యక్షుడు రేగు శ్రీశైలం, బండి సిద్ధులు, బుగ్గ నరసింహులు, కర్రె కిష్టయ్య, ఎమ్మ బాలరాజు, గౌడ బాలరాజు, దయ్యాల రవి, గొల్లన రవి, కొమురయ్య, బాలయ్య, నర్సింలు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యల పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపుతో రాజాపేటలో అంబరాన్నంటిన సంబరాలు

*రాజపేట, ఫిబ్రవరి 9*

ఢిల్లీలో ఘన విజయం సందర్భంగా రాజపేట మండలంలోని బొందుగుల గ్రామం లో, విజయోత్సవ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముత్యం రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, జిల్లా కార్యదర్శి రాజం నగేష్, గ్రామ శాఖ బీజేవైఎం అధ్యక్షుడు బల్ల శ్రీకాంత్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ వట్టెం శ్రీకాంత్, కోనేటి శ్రవణ్ బూత్ అధ్యక్షుల చాపురం శ్రీశైలం, పోణమైన నాగరాజ్, కోనేటి శ్రీరామ్,అమరాజ్ సిద్ధులు,అమరాజు శ్రీనివాస్, బండ ఆంజనేయులు, తరిగొప్పుల భాస్కర్, కొత్తోజు నరేష్ పోనమైన రాజు,రాజమైన కుమార్, ముత్యం ఉప్పలయ్య, ముత్యం ప్రవీణ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. బేగంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జెల్ల పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సీట్లు పంచుకొని, బాణాసంచాలు కాల్చి కార్యకర్తలు అందరూ సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీ శాసనసభ విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్యం పాలసీలో నిందితులైన మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఉప ముఖ్యమంత్రి మనిషిపొడియా, అదేవిధంగా సత్యంధ్రాజైన్ తదితరులు అందరికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారని ,



అదేవిదంగా కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చారు అని, ప్రజలు అవినీతితో విసిగిపోయి హమ్ఆద్మీ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పారని తెలిపారు, అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇదే స్ఫూర్తితో అన్ని స్థానాలు భారతీయ జనతా పార్టి విజయం సాధించాలని పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్,కొత్తపల్లి ప్రసాద్, బూత్ అద్యక్షులు , ప్యాట నగేష్ ,ఓరుగంటి నాగరాజు, బోగ కమలాకర్,యువ మోర్చ మండల అధ్యక్షులు మార్క శివ యాదవ్ ,రేణికుంట మాజి ఉపసర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి,మెండు భగవాన్ రెడ్డి,పవన్,సందీప్,కళ్యాణ్, బిల్ల , మల్లేష్, జంగిర్,రాజు, గణేష్,బాబు, భాస్కర్,పెంట రాజు,రవి,ప్రభు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బీఫారాలు ఇచ్చేది నేనే కార్యకర్తలు, భరోసా ఇచ్చిన

*మెత్కూర్9 ప్రభాతవార్త:*

తుంగతుర్తి నియోజకవర్గం నికి ఎమ్మెల్యేగా తాను ఉన్నంత సేపు కాంగ్రెస్ బీఫారాలు తన చేతికి వస్తాయని ఎవరు ఆందోళన చందనవసరం లేదని ని కార్స్ అయిన కార్యకర్తలకు నాయకులకు పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నాదని ఎవరు అధైర్యపడే వద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ భరోసా ఇచ్చారు ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీఫారాలు గాని తన చేతికే వస్తాయని అభివృద్ధి పథకాలన్నీ తన చేతుల మీదే జరుగుతాయని ఎవరు ఎన్ని కళ్లిబల్లి కబుర్లు చెప్పిన ఎవరు నమ్మవద్దని ఆయన అన్నారు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి రాబోయే ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఫారాలు ఇచ్చి పార్టీని గెలిపించుకొని నాయకులను కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నాదేనని ఆయన భరోసా ఇచ్చారునియోజకవర్గంలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని 150 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ చరిత్రను కాపాడే బాధ్యత నాదని స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కృషి చేస్తానని ఆయన కోరారు అడ్డగూడూరు మండలం రాపాక మానేకుంట గ్రామాల మధ్యన ఉన్న 165 సర్వే నెంబర్లు 180 ప్రభుత్వ భూములు ఇండస్ట్రియల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నానని తెలిపారు కొండగడప గ్రామం వద్ద చెక్ డాం నిర్మాణం కోసం తిరుమలగిరిలో పాలిటెక్నిక్ కళాశాల కోసం తుంగతుర్తి నియోజకవర్గంలో ఐటిఐ కాలేజ్ నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపానని త్వరలో మంజూరు అవుతాయని తెలిపారు ఈ సమావేశంలో ఏఐసీసీ మాజీ సభ్యులు కంచర్ల యాదగిరి రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా గాని రామచంద్ర గౌడ్ పి ఏ సి హెచ్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోచం జగన్ పన్నాల శ్రీనివాసరెడ్డి అడ్డగూడూరు తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య నరేషు అవిశెట్టి అవిలిమలు బో ల్లపెల్లి వెంకటయ్య మల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

